నమస్తే తెలంగాణ
నల్లగొండ

వాతావరణం
గరిష్ఠం 29.8°
కనిష్ఠం 15.4°

శుక్రవారం 5, జనవరి 2018 | ntnews.com | ntnalgonda.com | పేజీలు : 16



ఉర్సులు.. మతసామరస్య ప్రతీకలు

గంధం ఊరేగింపులో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ

- కలెక్టర్ గౌరవ్ ఉప్పల్, ఎస్పీ శ్రీనివాసరావు
- నీలగిరిలో లతీఫుల్లా షా ఖాద్రీ ఉర్సు
- భక్తిశ్రద్ధలతో గంధం ఊరేగింపు
- పాల్గొన్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి, టీఆర్ఎస్ నేతలు కంచర్ల, చాడ

14లో...

ఉర్సులు మతసామరస్యానికి ప్రతీకలుగా నిలుస్తాయని కలెక్టర్ గౌరవ్ ఉప్పల్, ఎస్పీ శ్రీనివాసరావు అన్నారు. జిల్లాకేంద్రంలోని లతీఫ్‌ఉల్లాషా ఖాద్రి ఉర్సు ఉత్సవాల్లో భాగంగా గురువారం గంధం ఊరేగింపును వారు ప్రారంభించారు. ఉత్సవాలను ప్రశాంతంగా, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. – నల్లగొండ రూరల్

టెండర్లే తరువాయి...

- మిషన్ కాకతీయ నాలుగో విడుత నిధులు మంజూరు
- ఉమ్మడి జిల్లాలో 642చెరువుల పునరుద్ధరణకు ప్రతిపాదనలు
- ఇప్పటికే 103చెరువులకు రూ.23కోట్లు విడుదల
- వారం రోజుల్లో మిగిలిన చెరువులకు నిధులు
- నెలాఖరుకు టెండర్లు పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశం

వివరాలు 12లో...

మిషన్ కాకతీయ నాలుగో విడుత పనులకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఉమ్మడి జిల్లాలో నీటిపారుదల శాఖ అధికారులు 642చెరువులకు ప్రతిపాదనలు పంపగా... 103చెరువులకు రూ.23కోట్లను విడుదల చేసింది. మిగిలిన చెరువులకు రెండుమూడ్రోజుల్లో నిధులు విడుదల చేసి నెలాఖరులోగా పనులు ప్రారంభించాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించింది. ఈ నేపథ్యంలో నిధులు విడుదలైన చెరువులకు టెండర్లు పిలిచేందుకు ఏర్పాట్లు జరుగుతున్నా. గతానికి భిన్నంగా ఈసారి ముందస్తుగానే పునరుద్ధరణ చేపట్టడంతో పాటు ఒకటి, రెండు, మూడు దశల్లో పెండింగ్ పనులు సైతం వేగవంతం చేసేలా సర్కారు చర్యలు తీసుకుంటున్నది. – నల్లగొండ, నమస్తే తెలంగాణ

మిషన్ 4 చెరువులు

నల్లగొండ	సూర్యాపేట	యాదాద్రిభువనగిరి
249	176	270



అంధుల అక్షర ప్రదాత బ్రెయిలీ

- సూరదాస్‌భవన్'లో బ్రెయిలీ జయంతి
- ఘన నివాళులు అర్పించిన కలెక్టర్, ఎస్పీ

16లో..



సూరదాస్‌భవన్‌లో బ్రెయిలీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్

ఆ 3 గంటలు..



అకస్మాత్తుగా రోడ్డుపైకి వచ్చిన ఆటోను తప్పించబోయి సడెన్ బ్రేక్ వేయడంతో లారీ అదుపు తప్పి పక్కనే నిలిపిన మరో ఆటోతో పాటు రెండు ద్విచక్ర వాహనాలను ఢీకొట్టి నిలిచిపోయింది. ఇనుప కమ్మీలు క్యాబిన్‌లోకి దూసుకురావడంతో లారీ డ్రైవర్ సీటులోనే ఇరుక్కుపోయాడు. వెంటనే క్రేన్, జేసీబీ వాహనాలు రప్పించిన పోలీసులు స్థానికుల సహాయంతో సుమారు మూడు గంటలు శ్రమించి రక్తమోడుతున్న డ్రైవర్‌ను వెలికి తీసి దవాఖానకు తరలించారు. గురువారం మధ్యాహ్నం పెద్దవూర మండల కేంద్రంలో చోటుచేసుకున్న ఈ రోడ్డు ప్రమాదం స్థానికులను భయాందోళనకు గురిచేసింది. – హాలియా, నమస్తే తెలంగాణ

2

ఏఎన్ఎంలకు 'కొత్త' కానుక

- జిల్లాలో 200 మందికి ద్విచక్ర వాహనాలు
- 'రెక్కలు' వినూత్న పథకానికి శ్రీకారం
- గ్రామాల్లో వైద్యసేవలు మరింత చేరువ

సర్కారు వైద్యం మరింతచేరువ చేసేందుకు ప్రభుత్వం 'రెక్కలు' అనే నూతన పథకానికి శ్రీకారం చుట్టింది. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవల్లో కీలకపాత్ర పోషించే ఏఎన్ఎంలకు ప్రయాణ ఇబ్బందుల్లేకుండా వారికి ద్విచక్రవాహనాలు అందజేయడానికి వైద్య ఆరోగ్యశాఖ ఏర్పాట్లు చేస్తున్నది. ఈమేరకు వాహనంపై రూ.25వేల వరకు సబ్సిడీ లభించనుంది. – మిర్యాలగూడ, నమస్తేతెలంగాణ

వివరాలు 3లో...



జిల్లాలో...

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు	31
ఆరోగ్య ఉపకేంద్రాలు	257
పట్టణ ఆరోగ్య కేంద్రాలు	4
ఏరియా దవాఖానలు	3
ఏఎన్ఎంలు	200
సెకండ్ ఏఎన్ఎంలు	257



చ..చ..చలి..!

వారం రోజులుగా చలి తీవ్రత పెరుగుతున్నది. రాత్రి గరిష్ఠ ఉష్ణోగ్రత 15డిగ్రీలకు తక్కువగా నమోదవుతున్నది. ఉదయం, సాయంత్రం చలిగాలులకు ప్రజలు వణికిపోతున్నారు. జిల్లా కేంద్రంలో గురువారం రాత్రి బీసీ హాస్టల్ విద్యార్థినులు చలిమంట కాగుతున్న దృశ్యమిది.

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

ట్రాక్టర్ పైనుంచి పడి వ్యక్తి మృతి

నల్లగొండక్రైం : భూమి దున్నుతుండగా ట్రాక్టర్‌పై నుంచి పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన దోమలపల్లి పరిధిలోని పారేపల్లిగూడెంలో గురువారం చోటు చేసుకుంది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన సిరిపంగ మల్లయ్య(45) పొలం దున్నుతుండగా ఒకేసారి ముందుచక్రాలు పైకి లేచి ట్రాక్టర్ డ్రైవర్ మల్లయ్యపై పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని తండ్రి ముత్తయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ రాములు తెలిపారు.

విద్యుదాఘాతంతో యువకుడు..

నల్లగొండక్రైం : విద్యుదాఘాతంతో యువకుడు మృతి చెందాడు. ఈ సంఘటన అనంతారం పరిధిలోని దుబ్బాకగూడెంలో గురువారం జరిగింది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దుబ్బాకగూడెనికి చెందిన దుబ్బాక సంతోష్(20) పొలం వద్ద మోటార్ పోయకపోవడంతో కాల్వలోకి దిగి చూస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తండ్రి యాదయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్ర దవాఖానకు తరలించినట్లు రూరల్‌ఎస్ఐ రాములు తెలిపారు.

చౌటపల్లిలో...



నరేష్ మృతదేహం

మఠంపల్లి : విద్యుదాఘాతంతో వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని చౌటపల్లిలో గురువారం చోటు చేసుకుంది. మృతుడి కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చౌటపల్లికి చెందిన పుట్టపాక నరేష్(27) తన వ్యవసాయ పొలంలో మోటార్‌కు విద్యుత్ సప్లై కావడం లేదని గురువారం సాయంత్రం చెక్ చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు.

మతిస్థిమితం లేని వ్యక్తి..



యాచకుడి మృతదేహం

అనంతగిరి(కోదాడరూరల్) : మతిస్థిమితం లేని వ్యక్తి మృతి చెందిన సంఘటన కోదాడ మండల పరిధిలోని తొగర్రాయిలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మతిస్థిమితంలేని వ్యక్తి గత రెండు నెలల క్రితం గ్రామానికి చేరుకొని భిక్షాటన చేస్తు బస్టాండ్ పరిసరాల్లో నిద్రించేవాడు. గురువారం రాత్రి ఎంతసేపటికి కదలకపోయేసరికి మృతి చెందినట్లు భావించిన గ్రామస్తులు పోలీసులకు సమాచారాన్ని చేరవేశారు. గురువారం మృతదేహనికి పోస్టుమార్టం నిర్వహించి ప్రభుత్వ దవఖానాలోని ఉంచారు. మృతుడు 5.6 అడుగుల ఎత్తు, తెలుపుచొక్కా, నలుపురంగు ప్యాంటు ధరించి ఉన్నాడని, అచూకి తెలిసిన వారు మృతదేహన్ని తీసుకొని వెళ్లాలని పోలీసులు తెలిపారు.

సాగర్‌కాల్వలో గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం



రామలింగయ్య మృతదేహం

గరిడేపల్లి : సాగర్ ఎడమకాల్వలో మంగళవారం గల్లంతైన పొనుగోడు గ్రామానికి చెందిన యల్లావుల రామలింగయ్య మృతదేహం గురువారం గ్రామ సమీపంలో లభ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రామలింగయ్య అదే గ్రామానికి చెందిన ఇద్దరితో కలిసి మంగళవారం కాల్వకు అవతలి వైపున ఉన్న పొలంలోకి వెళ్తుండగా ప్రమాదశాత్తు గల్లంతయ్యాడు. అతని కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు గాలింపు చర్యలు చేపట్టగా గ్రామ సమీపంలోని రిజర్వాయర్‌లో మృతదేహం లభ్యమైంది. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం హుజూర్‌నగర్ ప్రభుత్వ దవఖానకి తరలించినట్లు పోలీసులు తెలిపారు. కాగా మృతి చెందిన రామలింగయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు, బంధువులు గరిడేపల్లిలోని మిర్యాలగూడ, కోదాడ రహదారిపై కొద్దిసేపు రాస్తారోకో నిర్వహించారు. పోలీసులు నచ్చజెప్పి రాస్తారోకోను విరమింపజేశారు.

రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు దుర్మరణం

• 12 మందికి గాయాలు

నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో గురువారం జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి చెందగా, 12 మందికి గాయాలయ్యాయి.

మునగాల : గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి చెందాడు. ఈ దుర్ఘటన గురువారం మండల కేంద్రంలోని శ్రీ చందన ఫార్ బాయిల్డ్ రైస్ మిల్లు సమీపంలో జాతీయ రహదారిపై జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చివ్వెంల మండలకేంద్రానికి చెందిన మేరిగ సందీప్(19) మునగాల నుంచి సూర్యాపేట వైపు ద్విచక్రవాహనంపై వెళ్తున్నాడు. ఈ క్రమంలో గుర్తుతెలియని వాహనం ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం కోదాడ ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

గుర్తుతెలియని కారు ఢీకొని వృద్ధుడు...

కేతేపల్లి : గుర్తుతెలియని కారు ఢీకొని వృద్ధుడు మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో 65వ నెంబర్ జాతీయ రహదారిపై బుధవారం రాత్రి జరిగింది. ఎస్ఐ కె.రజనీకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన జటంగి చౌదయ్య(70) బుధవారం రాత్రి స్థానిక ఎస్సీ కాలనీ వద్ద రోడ్డును దాటుతున్నాడు. ఈ క్రమంలో హైదరాబాద్ వైపు వెళ్తున్న గుర్తు తెలియని కారు చౌడయ్యను ఢీకొట్టింది. ఈ ఘటనలో చౌడయ్యకు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం సూర్యాపేట ఏరియా దవాఖానకి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



మునగాల : సందీప్ మృతదేహం

అదుపుతప్పిన లారీ.. డ్రైవర్‌కు తీవ్రగాయాలు



హాలియా : లారీ క్యాబిన్ నుంచి డ్రైవర్‌ను బయటకు తీస్తున్న స్థానికులు

హాలియా, నమస్తే తెలంగాణ : ఇనుపకమ్మీల లోడ్‌తో వెళ్తున్న లారీ ఎదురుగా వస్తున్న ఆటోను తప్పించబోయి అదుపుతప్పడంతో లారీ డ్రైవర్‌కు తీవ్రగాలయ్యాయి. పెద్దవూర మండల కేంద్రంలో గురువారం ఈ సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా మాడ్గులకు చెందిన అన్నెపాక రవికుమార్ లారీలో ఇనుపకమ్మీల లోడ్‌తో హైదరాబాద్ నుంచి నాగార్జునసాగర్ వైపు వెళ్తున్నాడు. ఈ క్రమంలో పెద్దవూర కూడలిలో లారీకి ఆకస్మాతుగా ఆటో అడ్డు రావడంతో దానిని తప్పించబోయి లారీ డ్రైవర్ సడన్ బ్రేక్ వేయగా అదుపు తప్పి రోడ్డు వెంట నిలిపి ఉన్న ఆటో, రెండు ద్విచక్ర వాహనాన్ని, జ్యూస్ బండిని ఢీకొట్టింది. ఈ క్రమంలో లారీలో ఉన్న ఇనుపకమ్మీలు డ్రైవర్ క్యాబిన్ నుంచి బయటకు వచ్చాయి. దీంతో లారీ డ్రైవర్ రవికుమార్ కమ్మీల మధ్య ఇరుక్కొని కాలు విరిగి తీవ్రంగాగాయపడ్డాడు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని డ్రైవర్‌ను ప్రాణాలతో బయటకు తీశారు. అనంతరం చికిత్స నిమిత్తం నాగార్జునసాగర్ కమలానెహ్రూ దవాఖానకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రెండు ఇన్నోవాలు ఢీ.. 10 మందికి గాయాలు

నకిరేకల్ : ఆగి ఉన్న ఇన్నోవా కారును మరో ఇన్నోవా కారు ఢీకొట్టడంతో 10 మందికి గాయాలైన సంఘటన నకిరేకల్ శివారులో గురువారం జరిగింది. స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇన్నోవా కారులో ప్రయాణికులు హైదరాబాద్ నుంచి విజయవాడకు వెళ్తున్నారు. పట్టణ శివారులోని నగేష్ హోటల్ ఎదురుగా ఉన్న టీ స్టాల్‌లో టీ తాగేందుకు డ్రైవర్ కారును పక్కకు ఆపి వెళ్లాడు. అదే సమయంలో హైదరాబాద్ నుంచి విజయవాడకు వెళ్తున్న మరో ఇన్నోవా కారు ఆగి ఉన్న కారును వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ఘటనలో ముందు ఇన్నోవాలో ఉన్న సికింద్రాబాద్‌కు చెందిన గట్టుపల్లి మహేష్, భార్య కిరణ్మయి, నందిగామకు చెందిన సుంకరి మధు, వనస్థలిపురానికి చెందిన ఉషారాణి, సాయి సహస్ర, మహేష్, ఢీకొట్టిన ఇన్నోవాలో ఉన్న పులిపోగు రాంబాబు, కళమ్మ, శ్యాంసన్, నగేష్‌కు గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం నకిరేకల్ ప్రభుత్వ దవాఖానకు తరలించి అక్కడి నుంచి నార్కట్‌పల్లి కామినేని దవాఖానకి తరలించారు.

ఆటో, టీవీఎస్ ఢీ.. వృద్ధుడికి గాయాలు

కొండమల్లేపల్లి : టీవీఎస్ ద్విచక్రవాహనాన్ని ఆటో ఢీకొని వృద్ధుడికి తీవ్ర గాయాలైన సంఘటన మండల కేంద్రంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నాంపల్లి మండలం ముష్టిపల్లికి చెందిన జినుకుల ఇద్దయ్య టీవీఎస్ వాహనంపై గుమ్మడవెల్లి వైపు వెళ్తుండగా ఎదురుగా వస్తున్న ఆటో టీవీఎస్‌ను వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ఇద్దయ్య తలకు తీవ్రగాయాలు కావడంతో చికిత్స నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శంకర్‌రెడ్డి తెలిపారు.

భర్త ఇంటి ఎదుట భార్య నిరసన



షుకూర్ ఇంటి ఎదుట నిరసనకు దిగిన షమీనా

కొండమల్లేపల్లి : తనను పట్టించుకోవడం లేదంటూ భర్త ఇంటి ఎదుట భార్య నిరసనకు దిగింది. ఈ ఘటన మండల కేంద్రంలో గురువారం చోటు చేసుకుంది. బాధిత మహిళ తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరుకు చెందిన షమీనా తన తల్లిదండ్రులు పట్టించుకోకపోవడంతో ఖరిముల్లా అనే వ్యక్తితో సహ జీవనం చేస్తూ 8 సంవత్సరాల క్రితం మండల కేంద్రంలోని సాగర్ రోడ్డులో తన ఇద్దరు పిల్లలతో పాటు ఓ పాపను దత్తత తీసుకుని జీవనం కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో ఖరిముల్లాకు ఆరోగ్యం బాగాలేక పోవడంతో వైద్యం చేయడానికి తన ఇంటికి వచ్చిన ఆర్‌ఎంపీ వైద్యుడు షుకూర్‌తో పరిచయం ఏర్పడింది. సుకుర్ తన మొదటి భార్య ఇంటి వద్ద లేని సమయంలో షుకూర్ తమ దగ్గరి బంధువులు, మిత్రుల సహకారంతో గత సంవత్సరం ముస్లిం సాంప్రదాయ పద్దతుల్లో షమీనాను వివాహం చేసుకున్నాడు. దీంతో విషయం తెలుసుకున్న ఖరిముల్లా కొండమల్లేపల్లి నుంచి వెళ్లి పోవడంతో తన ముగ్గురు పిల్లలతో వేరే కాపురం పెట్టి జీవనం సాగిస్తుంది. కాగా కొద్దికాలం కలిసి మెలసి ఉన్న వీరి మధ్య గోడవలు చోటు చేసుకోవడంతో సుకూర్ తన రెండవ భార్య షమీనాను పట్టించుకోలేదు. దీంతో ఆమె పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ క్రమంలో గురువారం సంఘ బంధం సభ్యుల సహకారంతో న్యాయం చేయాలంటూ తన పిల్లలతో కలిసి భర్త షుకూర్ ఇంటి ఎదుట నిరసనకు దిగింది. కాగా ఈ విషయమై ఎస్ఐ శంకర్‌రెడ్డిని వివరణ కోరగా తమకు ఎలాంటి సమాచారం అందలేదని తెలిపారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

మాడ్గులపల్లి : ఆర్థిక ఇబ్బందులతో పురుగులమందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం మండలంలోని గడ్డలదొరిగూడెంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మాడ్గులపల్లి ఆవాసం గడ్డలదొరిగూడేనికి చెందిన కోడూరు గురువయ్య(64) కొంత కాలంగా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో గురువారం తన వ్యవసాయ భూమి వద్ద పురుగులమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబసభ్యులు 108లో నల్లగొండ ప్రభుత్వ దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడి కుమారుడు చంద్రయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు ఎస్ఐ సురేష్‌గౌడ్ తెలిపారు.

పాస్‌పోర్టు లేని మయన్మార్ దేశస్తుడికి జైలు

నల్లగొండక్రైం : పాస్‌పోర్టు లేకుండా భారత దేశానికి వచ్చిన మయన్మార్ దేశస్తుడికి రెండు సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ జుడీషియల్ ఫస్టుక్లాస్ మెజిస్ట్రేట్ రోజారమణి గురువారం తీర్పునిచ్చారు. మయన్మార్ దేశానికి చెందిన సైపుల్లా 8 నెలల క్రితం నల్లగొండ రైల్వేస్టేషన్‌లో రైలు దిగగా విశ్వసనీయ సమాచారం మేరకు టూటౌన్ పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. పాస్‌పోర్టు లేకుండా భారతదేశానికి వచ్చినందుకు గాను అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాగాంజనేయులు వాదించగా మెజిస్ట్రేట్ రోజారమణి అతనికి 2 సంవత్సరాల జైలు శిక్ష, రూ.500 జరిమానా విధించారు.

కంపౌండర్‌పై దాడి ఘటనలో వ్యక్తిపై కేసు

దేవరకొండ, నమస్తేతెలంగాణ : ఓ ప్రైవేటు దవాఖానలో పనిచేస్తున్న కంపౌండర్‌పై దాడి చేసిన ఘటనలో ఒకరిపై గురువారం పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. దేవరకొండ పట్టణంలోని బొడ్రాయి బజార్‌కు చెందిన నాగరాజు పట్టణంలోని జ్యోతి పిల్లల దవాఖానకు గురువారం మద్యం సేవించి వచ్చి కంపౌండర్ పాలెం రమేష్‌పై దాడి చేసి గాయపర్చాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రామకృష్ణ తెలిపారు.

(Dwaraka) https://t.me/telugudailynews

యువత లక్ష్య సాధన దిశగా పయనించాలి

● ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ● యు వజన సంఘాల ప్రతినిధులు సామాజిక రుగ్మతులను రూపుమాపాలని పిలుపు



శిక్షణ తరగతుల్లో యువతనుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

నీలగిరి : యువతే దేశానికి వెన్నెముక అని.. యువత లక్ష్యాన్ని నిర్దేశించుకొని సాధన దిశగా పయనించాలని ఎమ్మెల్యే గాదరి కిషోర్ సూచించారు. నెహ్రూ యువ కేంద్రం, అభినవ్‌యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాఘవేంద్రకాలనీలోని కమ్యూనిటీ హాలులో నిర్వహిస్తున్న యువ నాయకత్వ, వ్యక్తిత్వ వికాస శిక్షణ తరగతుల్లో భాగంగా రెండోరోజు గురువారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అంబేద్కర్, మహాత్మాగాంధీ, వివేకానందుని జీవితాలను స్ఫూర్తిగా తీసుకుని క్రమశిక్షణ, సత్ప్రవర్తనను అలవర్చుకోవాలని సూచించారు. దేశ సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించి, సమైక్య భావాన్ని చాటాలన్నారు. యువత పుస్తక పఠనం అలవర్చుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. విద్య, వినయం, వివేకం అనే మూడు లక్షణాలే విజయానికి సోపానాలని చెప్పారు. ప్రభుత్వం యువజన సంక్షేమానికి కృషి చేస్తున్నదని అన్నారు. యువజన సంఘాలు గ్రామీణ ప్రాంతాల్లో మూఢ నమ్మకాలు, బాల్య వివాహాలు, నిరక్షరాస్యతను పారద్రోలేందుకు నడుం బిగించాలన్నారు. కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర సమన్వయ అధికారి ఎన్ఎస్. మనోరంజన్, టీఆర్‌ఎస్వీ జిల్లా అధ్యక్షుడు జిల్లా శంకర్, యువజన సంఘాల నాయకులు కంబాలపల్లి కృష్ణ, సింగారపు మధు, బ్రహ్మాచారి, విశ్వనాథుల శివకుమార్, యామగాని, లక్ష్మీనారాయణ, వలంటీర్లు దాసరి సైదులు, యాదగిరి, యువజన అవార్డు గ్రహీత గంజి రాజేందర్, శేఖర్‌బాబు, లక్ష్మణాచారి, రెడ్డిపల్లి రమేష్, వెంకటేశ్వర్లు, నాగరాజు, చేరుపల్లి ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.


సాగర్‌లో పర్యటిస్తున్న సీసీఎఫ్ వినోద్‌కుమార్

ఎకో టూరిజంగా సాగర్‌ను అభివృద్ధి చేస్తాం

● సీసీఎఫ్ వినోద్‌కుమార్

నాగార్జునసాగర్ : నాగార్జునకొండనే కాకుండా నాగార్జునసాగర్ అటవీ ప్రాంతాన్ని ఎకో టూరిజం ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని (చీఫ్ కన్జర్వేటివ్ ఆఫ్ ఫారెస్టు) సీసీఎఫ్ వినోద్‌కుమార్ అన్నారు. గురువారం నాగార్జునసాగర్‌ను ఆయన సందర్శించి అటవీశాఖ లాంచీలో అమ్రాబాద్ పులుల అభ్యయారణ్య ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 22నుంచి 28వరకు ఆరో ఆలిండియా పులుల గణనలో భాగంగా అన్నీ బీట్లలో 5కిలోమీటర్ల పరిధిలో 3 వరుసలు ఏర్పాటు చేసి నిత్యం ఉదయం 6 గంటల నుంచి రాత్రి 8గంటల వరకు పులుల లెక్కింపు చేపట్టనున్నట్లు తెలిపారు. నాగార్జునసాగర్ పరిధిలో జింకలు ఇతర వన్యప్రాణులు సంచరిస్తున్నందున పర్యాటకంగా అభివృద్ధి చేసే అంశాన్ని పరిశీలిస్తున్నామన్నారు. ఆయన వెంట డీఎఫ్ఓ శాంతరాం, ఎఫ్‌డీఓ గోపిరవి, ఫారెస్టు రెంజర్ భవాణీశంకర్, సెక్షన్‌ఆఫీసర్ మంగ్తా తదితరులున్నారు.

నాటక సంస్థపై పరిశోధన అభినందనీయం : కలెక్టర్


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ గౌరవ్ ఉప్పల్

నీలగిరి : నల్లగొండ కోమలి కళాసమితితోపాటు జిల్లా నాటక సంస్థలపై పరిశోధన వ్యాసాన్ని పుస్తక రూపంలో తెచ్చి ఎంఫిల్ పొందడం అభినందనీయమని కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్ అన్నారు. కోమళి కళాసమితిపై హైదరాబాద్ తెలుగు విశ్వవిద్యాలయ విద్యార్థి మారయ్య రచించిన పుస్తకాన్ని గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణలో నాటక రంగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో డీపీఆర్వో నాగార్జున, విద్యార్థి మారయ్య, కోమళి కళా సమితి సభ్యులు పి. రఘుపతి, ఎంఎల్ నర్సింహారావు, పౌండర్ ప్రెసిడెంట్ బక్క పిచ్చయ్య, జి.ఎల్లయ్య, శ్రీకాంత్‌బాబు తదితరులున్నారు.

విద్యార్థులను పరిశోధకులుగా తయారు చేయాలి

● ఎంజీయూ రిజిస్ట్రార్ ఉమేష్‌కుమార్



మాట్లాడుతున్న ఎంజీయూ రిజిస్ట్రార్ ఉమేష్‌కుమార్

నల్లగొండ విద్యావిభాగం : విద్యార్థులను భావి పరిశోధకులుగా తయారు చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎంజీయూ రిజిస్ట్రార్ ఉమేష్‌కుమార్ అన్నారు. గురువారం స్థానిక ఎన్జీ కాలేజీలో నల్లగొండ డీఆర్‌సీ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి ప్రయోగ, అధ్యయనాల ప్రదర్శన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. డిగ్రీస్థాయిలో విద్యార్థుల్లో అధ్యయన ఆసక్తిని పెంపొందిస్తే భవిష్యత్‌లో మంచి ఫలితాలు వస్తాయన్నారు. జిజ్ఞాస కార్యక్రమానికి కళాశాల విద్యా శాఖ కమిషనర్ హాజరుకావడం అభినందనీయమన్నారు. పోటీల్లో జిల్లాలోని 5ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు పాల్గొన్నాయి. మొత్తం 16సబ్జెక్టుల్లో పరిశోధన పోటీలు నిర్వహించగా 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు. 14అంశాలపై పోటీలు నిర్వహించారు. రాష్ట్రస్థాయికి ఎన్జీ కళాశాల ఎంపిక కాగా, రెండో విభాగంలో దేవరకొండ ఎంకేఆర్ కాలేజీ ఎంపికైంది. కళాశాల ప్రిన్సిపాల్ రావుల నరేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌డా. రహత్‌ఖానమ్, రామయ్య, రవీందర్, అలివేలు మంగమ్మ, అర్వపల్లి రవి, రమేష్, అకాడమిక్ కోఆర్డినేటర్ ఏడుకొండలు, జిజ్ఞాస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఉపేందర్, బెల్లి యాదయ్య, అధ్యాపకులు ప్రదీప్‌రెడ్డి, భిక్షమయ్య, సాలయ్య, మల్లేశం, విజయలక్ష్మి, శ్రీహరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఖిల్లా అభివృద్ధికి కృషి

● జడ్పీ చైర్మన్ నేనావత్ బాలూనాయక్

దేవరకొండ, నమస్తేతెలంగాణ : దేవరకొండ ఖిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని జడ్పీచైర్మన్ నేనావత్ బాలూనాయక్ అన్నారు. పట్టణంలోని 20వార్డు పరిధిలోని ఖిల్లాబజార్‌లో జడ్పీ నిధులు రూ.4లక్షల వ్యయంతో నిర్మించనున్న ఖిల్లా ముఖద్వారం నిర్మాణ పనులకు గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చరిత్రక ప్రాధాన్యం కలిగిన దేవరకొండ ఖిల్లాను పర్యాటకంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. దేవరకొండ పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని అన్నారు. అనంతరం కౌన్సిలర్ పొన్నెబోయిన భూదేవి సైదులు జడ్పీచైర్మన్‌ను సన్మానించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు పున్న వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు హన్మంతు వెంకటేశ్‌గౌడ్, మండలాధ్యక్షుడు మారుపాకుల సురేష్‌గౌడ్, టీఆర్ఎస్ నాయకులు పున్న శ్రీనివాస్, గుర్రం నిరంజన్, పగిడిమర్రి రఘురాములు, యేలే యాదయ్య, ఆప్కో సత్తయ్య, భూషరాజు రాము లు, ముశ్ని అంజన్ తదితరులున్నా రు.


సీసీరోడ్డు పనులను ప్రారంభిస్తున్న జడ్పీచైర్మన్ బాలూనాయక్

ఏఎన్ఎంలకు ప్రభుత్వం కొత్త కానుక

● జిల్లాలో 200మందికి ద్విచక్రవాహనాలు
● గ్రామాల్లో మరింత చేరువకానున్న ప్రభుత్వ వైద్య సేవలు

మిర్యాలగూడ, నమస్తేతెలంగాణ : ఏఎన్ఎంలకు అందించనున్న ఒక్కో వాహనానికి ప్రభుత్వం రూ. 10వేల సబ్సిడీ, కలెక్టర్ నిధుల నుంచి మరో రూ.10 వేలు సాయంగా అందజేయనున్నారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు హీరో, టీవీఎస్, యమహా, హోండా సంస్థల ప్రతినిధులతో రూ. 5వేలు నుంచి రూ. 6వేల వరకు ధర తగ్గింపునకు సంప్రదింపులు జరపడంతో ఆయా సంస్థలు సైతం ఇందుకు సుముఖత తెలిపాయి. ఏఎన్ఎంలు తమకు నచ్చిన వాహనాలను తీసుకునే వీలుంది. మిగతా మొత్తాన్ని బ్యాంకు నుంచి రుణంగా పొందనున్నారు. ఈ మేరకు బ్యాంకర్లకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

మెరుగుపడనున్న వైద్య సేవలు

ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లోని ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందనున్నాయి. ఆరోగ్య ఉప కేంద్రాల పరిధిలోని ఆవాస గ్రామాల్లోనూ ఏఎన్ఎంలు పర్యటించి వైద్యసేవలు అందించేందుకు వాహనాల పంపిణీ ఉపయుక్తంగా ఉంటుందని ప్రభుత్వం భావిస్తున్నది. గతంలో వీరికి ప్రత్యేక వాహనాలు లేక రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడేవారు. తగ్గింపు ధరతో ప్రభుత్వం వాహనాలు ఇవ్వనుండడంతో ఏఎన్ఎంలకు మేలు జరగనుంది. ఒక్కో వాహనానికి దాదాపు రూ. 25 వేల వరకు తగ్గే అవకాశం ఉండడం.. మిగతా మొత్తాన్ని నెలనెలా ఈఎంఐ రూపంలో చెల్లించే వెసలుబాటు ఉండడంతో అందరూ వాహనాలు కొనుగోలు చేసేందుకు వీలుంది. వైద్య ఆరోగ్యశాఖ ద్వారా చేపట్టే కార్యక్రమాలు యేడాది పొడవునా కొనసాగుతుండడంతో వీటిని సమర్థవంతంగా నిర్వహించేందుకు వీలుటుంది.

ద్విచక్రవాహనాలను అందిస్తాం

జిల్లాలో 457మంది ఏఎన్ఎంలున్నారు. వీరందరికీ రెక్కలు పథకం పేరిట ప్రభుత్వం ద్విచక్ర వాహనాల కొనుగోలుకు రుణ సదుపాయం అందజేస్తున్నది. ప్రభుత్వం నుంచి రూ.10 వేలు, జిల్లా కలెక్టరు నిధుల నుంచి రూ. 10 వేలు చెల్లిస్తుండగా, ఆయ ఆయా కంపెనీలు రూ.4 వేల నుంచి రూ. 6 వేల వరకు తగ్గింపు ఇవ్వనున్నాయి. ఏఎన్ఎంలకు ద్విచక్రవాహనాలు ఇవ్వడంతో మారుమూల ప్రాంతాలకు నిర్ణీత సమయంలో చేరుకుంటారు. దీంతో ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలు మరింత చేరువయ్యే అవకాశముంది.

- భానుప్రసాద్‌నాయక్, డీఎంహెచ్ఓ

శిశుగృహను తనిఖీ చేసిన ఐసీడీఎస్ డైరెక్టర్ విజయేంద్ర

● శిశువుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా
● నెలరోజులపాటు తల్లిపాలు తాగిన శిశువులనే శిశుగృహలో చేర్చుకోవాలని సిబ్బందికి సూచన

నీలగిరి : జిల్లా కేంద్రంలోని శిశుగృహలో చిన్నారుల వరస మరణాలు, ఆశ్రయం పొందుతున్న చిన్నారుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసేందుకు శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ విజయేంద్ర, కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్‌తో కలిసి గురువారం శిశుగృహను సందర్శించారు. శిశువుల ఆరోగ్య పరిస్థితిని నర్సులను, సిబ్బంది, ఆయాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు వచ్చే వ్యాధుల గురించి పూర్తిగా తెలియాలంటే వారి తల్లిదండ్రుల ఆరోగ్య వివరాలు తెలుసుకోవాలని సిబ్బందికి సూచించారు. కనీసం నెలపాటు తల్లిపాలు తాగిన శిశువులను మాత్రమే శిశుగృహకు తీసుకోవాలని సూచించారు. ఎవరైనా శిశువులను అప్పగించడానికి వస్తే నెల తర్వాతే చేర్చుకోవాలన్నారు. ఈ సందర్భంగా శిశుగృహలో కల్పిస్తున్న వసతులు, సౌకర్యాలు, తీసుకుంటున్న చర్యలను కలెక్టర్ ఆమెకు వివరించారు. ప్రతి రోజూ డాక్టర్లు శిశు గృహను సందర్శించి చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని సమీక్షిస్తున్నారని తెలిపారు. శిశువులుండే గదుల్లో వార్మర్ ఏర్పాటు చేశామని చెప్పారు. శిశువుల సంరక్షణకు ఆయాలను, నర్సులను అదనంగా నియమించి వారికి ప్రత్యేక శిక్షణ సైతం ఇచ్చినట్లు కలెక్టర్ ఆమెకు వివరించారు. అనంతరం జిల్లా కేంద్ర దవాఖానను సందర్శించిన డైరెక్టర్ విజయేంద్ర దవాఖానలోని సౌకర్యాలు, రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ప్రకాశంబజార్‌లోగల వన్‌స్టాప్ కేంద్రాన్ని సందర్శించారు. ఆమె వెంట ఐసీడీఎస్ రీజనల్ ఆర్గనైజర్ మాలే శరణ్యారెడ్డి, డీడీ అశ్రిత, ఆర్‌జేడీ లలితకుమారి, పీడీ పుష్పలత, సీడీపీఓ కృష్ణవేణి, సూపరింటెండెంట్ నర్సింగరావు, పిల్లల వైద్యులు గుమ్మి శ్రీకాంత్‌రెడ్డి, సిబ్బంది సందీప్ తదితరులున్నారు.


రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు, చిత్రంలో కలెక్టర్ ఉప్పల్

ఆయకట్టులో జోరుగా వ్యవసాయ పనులు

ఈ ఏడాది నాగార్జునసాగర్ డ్యాం నిండడంతో ఆయకట్టు కింద యాసంగి వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి. మండలంలో రైతులు పొలం పనుల్లో బిజీగా ఉన్నారు. డిసెంబర్ 10 నుంచి వారబంధీ పద్ధతిన ఆయకట్టుకు నీటిని విడుదల చేస్తున్న నేపథ్యంలో రైతులు నాట్లు వేసే పనుల్లో మునిగిపోయారు. రాష్ట్ర ప్రభుత్వం ఎడమ కాల్వ సీసీ లైనింగ్ పనులను చేపట్టడంతో ఆయకట్టు చివరి భూములకు నీరు పారుతుంది. ఎడమ కాల్వ ద్వారా తిరుమలగిరి మండలంలో ఆయకట్టు కింద సుమారు 6వేల హెక్టార్ల భూములు సాగులోకి రానున్నాయి. ప్రస్తుతం రైతాంగం వరిని ముమ్మరంగా సాగు చేస్తున్నారు.

– తిరుమలగిరి (సాగర్)


తిరుమలగిరిలో నాట్లు వేస్తున్న కూలీలు


ట్రాక్టర్‌తో దమ్ము చేస్తున్న రైతు


కావడితో నారు మోస్తున్న కూలీలు

క్షయనివారణ శిబిరం

నాగార్జునసాగర్ : నాట్కో ట్రస్ట్ ఆధ్వర్యంలో నెల్లికల్, చింతలపాలెం గ్రామాల పరిధిలో గురువారం క్షయనివారణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్ఓ కృష్ణకుమారి మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, ఆకలి, బరువు తగ్గడం ఉంటే నాగార్జునసాగర్ కమలానెహ్రూ దవాఖానాలో పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. 90 మందికి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ ఆరుంధతి, నెల్లికల్ సర్పంచ్ చంద్రయ్య, టీబీ సూపర్‌వైజర్ కిషోర్, నాగిరెడ్డి, శ్రీనివాస్, వెంకటపతి, శేషకుమార్, ప్రేమ్‌చంద్, మంచ్యానాయక్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటువ్యాధి టీకాలు తప్పనిసరి : శశికళ

త్రిపురారం : పాడిరైతులు పశువులకు తప్పకుండా గాలికుంటువ్యాధి నివారణ టీకాలు వేయించాలని మండల పశువైద్యాధికారి శశికళ అన్నారు. మండలంలోని బెజ్జికల్, మర్రిగూడెం, పలుగు గ్రామాల్లో గురువారం 800 పశువులకు గాలికుంటువ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పశువులకు ముందస్తుగా టీకాలు వేయించడం వల్ల వ్యాధి సోకదన్నారు. కార్యక్రమంలో సిబ్బంది నజీరుద్దీన్, శ్రీనివాస్, మట్టయ్య, కృష్ణ, వెంకటేశ్వర్లు, వెంకటమ్మ పాల్గొన్నారు.

మీ సేవకేంద్రాన్ని ఏర్పాటుచేయాలి : శంకర్‌నాయక్

తిరుమలగిరి (సాగర్) : మండలకేంద్రంలో మీ సేవకేంద్రాన్ని ఏర్పాటు చేయాలని టీఆర్ఎస్ జిల్లా నాయకుడు శంకర్‌నాయక్ ఆధకోరారు. గురువారం మండల యంఆర్‌ఓకు విన్నతి పత్రం అందించి మాట్లాడుతూ తిరుమలగిరి మండలం ఏర్పడి ఒకటిన్నర సంవత్సరం కావొస్తున్న మీసేవ కేంద్రం లేదన్నారు. ప్రజలు ఆదాయం, కుల ఇతర ధృవ పత్రాలకు అనుముల మండలం పోవలసిందున చాల ఇబ్బంది పడుతున్నారని ఇకనైన మీసేవ కేంద్రాన్ని తిరుమలగిరి మండలంలో ఏర్పాటు చేయాలని కోరారు.

అనాథలకు దుప్పట్లు పంపిణీ


అనాథలకు దుప్పట్లను పంపిణీ చేస్తున్న విశ్రాంత ఉద్యోగులు

హాలియా, నమస్తే తెలంగాణ : విశ్రాంత ఉద్యోగుల సంఘం అనుముల మండల శాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని గురువారం పట్టణంలో పలుచోట్ల భిక్షాటన చేసుకుంటున్న అనాథలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఆంజనేయస్వామి ఆలయం, సీతారామచంద్రస్వామిఆలయం, సాయిబాబా ఆలయం, హాలియా సెంటర్‌లో భిక్షాటన చేస్తున్న 15మంది అనాథలకు దుప్పట్లను అందజేశారు. సంఘం అధ్యక్షుడు పాంపాటి పాండ్రయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కీసర యుగంధర్‌రెడ్డి, నిర్వాహక సభ్యులు వెంకటేశం, వాసుదేవుల పుల్లారెడ్డి, కె.సైదులు, నులక అనిమిరెడ్డి, నరాల కొండయ్య, బి.కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం : నిర్మల

త్రిపురారం : మండలంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల అభివృద్ధికి ధాతలు సహకారం అందించడం అభినందనీయమని పాఠశాల ప్రిన్సిపాల్ బూరుగు నిర్మల అన్నారు. పాఠశాల ఎదుట ఎల్ఈడీబల్బులను అమర్చేందుకు టీఆర్ఎస్‌కి చెందిన మన్నెం రంజిత్‌యాదవ్ తన కుమారుడు తరుణిరంజిత్, కూతురు స్కందరంజిత్ చేతుల మీదుగా గురువారం పాఠశాల ప్రిన్సిపాల్ బూరుగు నిర్మలకు రూ.7వేల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో మన్నెం రంజిత్‌యాదవ్, తరుణిరంజిత్, స్కంధ రంజిత్, టీఆర్ఎస్వీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఏళ్ల మహేందర్‌రెడ్డి, జానపాటి సతీష్, నగేష్, శంకర్ పాల్గొన్నారు.


ప్రిన్సిపాల్ నిర్మలకు చెక్కు అందజేస్తున్న రంజిత్‌యాదవ్

పీఆర్టీయూ జిల్లా ఉపాధ్యక్షుడిగా పరమేష్


నియామకపత్రం అందుకుంటున్న పరమేష్

తిరుమలగిరి(సాగర్) : పీఆర్టీయూ జిల్లా ఉపాధ్యక్షుడిగా తిరుమలగిరి మండల అల్వాల ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయుడు రాపోలు పరమేష్ నియమితులయ్యారు. గురువారం తిరుమలగిరిలో జిల్లా అధ్యక్షుడు సుంకరి భిక్షంగౌడ్ నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమస్యల పరిష్కారం కోసం కృషి చేసానన్నారు.



సమావేశంలో మాట్లాడున్న మంజుల

ఆడపిల్లలపై వివక్ష తగదు

● ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మంజుల

గుర్రంపోడు : ఆడపిల్లలపై వివక్ష చూపకుండా అన్ని రంగాల్లో ముందుండి వారిని ప్రోత్సహించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మంజుల అన్నారు. గురువారం మండలంలోని చింతగూడెంలో 'మన ఇంటి లక్ష్మి'పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలను, భ్రూణహత్యలను అరికట్టాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కాలం శ్రీధర్‌రెడ్డి, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు పి.రాజేశ్వరి, ఎం.అహల్య, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

గ్రామజ్యోతిపై శిక్షణ


మాట్లాడుతున్న ఉపసర్పంచ్ ఎల్లమ్మ

హాలియా, నమస్తే తెలంగాణ : మండలంలోని అన్నారం గ్రామంలో గురువారం గ్రామజ్యోతిపై శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆడపిల్లలకు సమానహక్కులు, లింగ సమానత్వం వంటి అంశాలపై ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామ ఉపసర్పంచ్ ఎల్లమ్మ మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమన్నారు. 18సంవత్సరాలు నిండిన తరువాతనే వివాహం చేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల రిసోర్స్‌పర్సన్ ఎండీ.నజీర్‌పాష, ఇరిగి నాగయ్య, పంచాయతీ కార్యదర్శి బి.ద్రపు, మాజీ సర్పంచ్ కట్టా సత్యనారాయణరెడ్డి, నర్సిరెడ్డి, లింగయ్య పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

● ఎంఈఓ బాలూనాయక్


ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న అధికారులు

నిడమనూరు : సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మండల విద్యాధికారి లావూరి బాలూనాయక్ అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని గురువారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బాలికలకు యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటల పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా బాధ్యులు నలపరాజు వెంకన్న, మండల శాఖ బాధ్యులు బొమ్ము ఉపేందర్, ఎ.ఉపేందర్, కేజీబీవీ ప్రత్యేకాధికారి ఇందిర, ఉపాధ్యాయులు రాజ్యలక్ష్మి, పుష్పలత పాల్గొన్నారు.

త్రిపురారం : మండలంలోని బాబూసాయిపేటలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఈఓ బాలాజీనాయక్, కార్యక్రమంలో అన్నెపాక శ్రీకాంత్, మధు, రాజేష్, శేఖర్, హరీష్ పాల్గొన్నారు.

(Dwaraka) https://t.me/telugudailynews

దేవరకొండ

ntnews.com ntnalgonda.com

మధ్యాహ్న భోజనానికి చేయూత అభినందనీయం

- ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి హన్మంతరావు

దేవరకొండ, నమస్తేతెలంగాణ : స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పథకం నిర్వహణకు లయన్స్ క్లబ్ చేయూతనివ్వడం అభినందనీయమని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి హన్మంతరావు అన్నారు. స్థానిక కళాశాలలో అమలవుతున్న పథకాన్ని గురువారం ఆయన పర్యవేక్షించిన అనంతరం మాట్లాడారు. కళాశాల ప్రిన్సిపాళ్ల సంఘం జిల్లా అధ్యక్షుడు మందడి నర్సిరెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థులకు లయన్స్ క్లబ్ సభ్యులు మధ్యాహ్న భోజనం అందివ్వడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన దొడ్డి అశోక్ రూ.20 వేల విలువగల వంట ప్రాతలు, పేట్లు, గ్లాసులు అందజేశారు. కళాశాల ఆడిటోరియం పునరుద్దరణకు ఏలే యాదయ్య రూ.9వేలు, మోహన్‌రెడ్డి రూ.5వేల విరాళం అందించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థికి రూ.5వేల నగదు బహుమతి అందజేస్తామని పట్టణానికి చెందిన ఇమ్మడి భద్రయ్య ప్రకటించారు. కార్యక్రమంలో ప్రపంచ ఉపాధ్యాయ సమాఖ్య జిల్లా కార్యదర్శి గోనారెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు పగిడిమర్రి రఘురాములు, దనుంజయ్యా, వెంకటేశ్వర్లు, నీలాబుచ్చయ్య, అధ్యాపకులు సైదులు, మాన్య, యాదగిరి, జయప్రకాశ్,రాజు తదితరులు పాల్గొన్నారు.



వంటపాత్రలు అందజేస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

సాయినాథుడికి దానిమ్మ ఫలాభిషేకం


సాయినాథుడికి దానిమ్మ గింజలతో అభిషేకం చేస్తున్న అర్చకుడు

చింతపల్లి : మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో శ్రీ శిరిడి సాయి బాబా వారి మహా సమాధి ఉత్సవాలను పురస్కరించుకొని గురువారం 108 కేజీల దానిమ్మ ఫలాలతో అభిషేకం నిర్వహించినట్లు ఆలయ కమిటీ చైర్మెన్ మంచికంటి ధనుంజయ్యా, ప్రధాన కార్యదర్శి కొమిరిశెట్టి వెంకటయ్యా తెలిపారు. సమాధి ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయాలని, ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఊరె కృష్ణయ్యా, కుంబం పుల్లారెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి


వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న టీఎమ్మార్పీఎస్ నాయకులు

దేవరకొండ, నమస్తేతెలంగాణ : ఈ నెల 6,7 తేదీల్లో టీఎస్ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నాగార్జునసాగర్‌లో నిర్వహించనున్న శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని సంఘం జిల్లా అధికార ప్రతినిధి కంబాలపల్లి వెంకటయ్య కోరారు. గురువారం పట్టణంలో దీనికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్ల వెంకటయ్యా, జిల్లా కార్యదర్శి బి వెంకటయ్యా, యేసయ్యా, చుక్కముత్తయ్యా, చిత్రం రవి, అంజయ్యా, ఎల్లయ్యా, విజయ్‌కుమార్, ఆంజనేయులు, రాములు, వెంకటయ్యా, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ నెంబర్‌తోనే ఎరువుల విక్రయాలు

- ఏఓ రామలింగేశ్వర్‌రావు


పీఓఎస్ మిషన్‌ను పరిశీలిస్తున్న ఏఓ

మాల్ : ఫర్టిలైజర్ షాపుల యజమానులు రైతుల ఆధార్‌కార్డుతోనే వారికి ఎరువులు విక్రయించాలని చింతపల్లి మండల వ్యవసాయాధికారి కె. రామలింగేశ్వర్ రావు సూచించారు. గురువారం మండల పరిధిలోని కుర్మేడులో ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేశారు. దుకాణాదారులు తప్పనిసరిగా పీఓఎస్ మిషన్స్ వినియోగించాలన్నారు. ఆధార్ కార్డుద్వారా విక్రయాలు జరిపితేనే కంపెనీ ద్వారా సబ్సిడీ అందుతుందన్నారు. ఆయన వెంట ప్రసాద్, డీలర్లు పాల్గొన్నారు.

ఎకో టూరిజం మంజూరుపై హర్షం

నేరెడుగొమ్ము(చందంపేట) : మండలంలోని చిన్న మునిగల్ గ్రామ పరిధిలోని వైజాగ్ కాలనీ సమీపంలో ఎకో టూరిజం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించడంపై టీఆర్ఎస్ గిరిజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతావత్ రవీందర్ నాయక్ గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ పార్కు వల్ల ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు.

ఏఎమ్మార్పీ సిస్టర్న్ కట్టను కమ్మేసిన కంపచెట్లు

పెద్దఅడిశర్లపల్లి : జిల్లా ఆశల సౌధం ఏఎమ్మార్పీకి గుండెకాయలాంటి సిస్టర్న్ నీర్లక్ష్యపు నీడలో కొట్టుమిట్టాడుతుంది. సిస్టర్న్ ఇన్‌టెక్‌స్ట్రక్చర్ వద్దకు వెళ్లడానికి కట్ట దారిని కంపచేట్లు కమ్మేశాయి. దీంతో పర్యాటకులు, అధికారులు కట్టపై ప్రయాణించలేని పరిస్థితి చెలకొంది. కట్టపై కంపచెట్లు ఏపుగా పెరగడంతో భవిష్యత్తులో ప్రమాదం వాటిల్లే పరిస్థితి ఏర్పడింది.


సిస్టర్న్ వద్ద, కట్టపై పెరిగిన కంపచెట్లు

పేదలకు దుప్పట్ల పంపిణీ

డిండి : మండలంలోని గోనకోల్ గ్రామానికి చెందిన టీఆర్ఎస్ మండల నాయకుడు కొసిరెడ్డి రాజేందర్‌రెడ్డి తన మాతృమూర్తి కొసిరెడ్డిమణెమ్మ జ్ఞాపకార్థం గురువారం గ్రామంలో వంద మంది పేదలకు దుప్పట్లు, లంచ్‌బాక్సులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కొసిరెడ్డి రాజేందర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, రఘువీర్‌రెడ్డి, రుక్మారెడ్డి, దీపిక, వినోద, రాధిక, జనార్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణారెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.


పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న కుటుంబ సభ్యులు

సబ్సిడీ గడ్డి విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- మండల పశు వైద్యాధికారి

చింతపల్లి : రాష్ట్ర ప్రభుత్వం 75 శాతం రాయితీతో రైతులకు అందిస్తున్న గడ్డి విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్యాధికారి జీజే పాల్ తెలిపారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 5 కిలోల సంచి మార్కెట్ ధర రూ.200 ఉండగా రూ.50 కు అందిస్తున్నట్లు తెలిపారు. కావాల్సిన రైతులు తమ ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్ ను తీసుకురావాలని కోరారు. ఒక్కో రైతుకు 5 నుంచి 10 కిలోల విత్తనాలు అందిస్తారని అన్నారు.

జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

దేవరకొండ, నమస్తేతెలంగాణ : ఈ నెల 28, 29 తేదీల్లో దేవరకొండలో నిర్వహించనున్న ఎస్ఎఫ్ఐ 42వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఖమ్మంపాటి శంకర్, మల్లం మల్లేష్‌లు కోరారు. గురువారం స్థానికంగా మహాసభల కరపత్రం ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు పేర్ల బాలు, ఆకారపు నరేష్, రామావత్ లక్ష్మణ్, ఆంజనేయులు, వెంకటేశ్, నాగేశ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ మండల మహాసభ

చందంపేట : మండలంలోని ముదుదండ్ల గ్రామంలో గురువారం సీపీఐ మండల 13వ మహాసభ నిర్వహించారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి పల్లా నర్సింహారెడ్డి కోరారు. సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి ఉప్పునూతల వెంకటయ్యా, నాయకులు పాండు రంగారెడ్డి, బొడ్డుపల్లి వెంకటరమణ, నరేందర్ రెడ్డి, కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి

డిండి : సంఘసంస్కర్త భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలే 187వ జయంతి వేడుకలు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధి పాఠశాలలో గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మి, అఫ్జల్‌బియాని, స్వర్ణలత, మంజుల, కమల, సాడిగా, నాగమణి, శకుంతల, ధనమ్మ, సైదులు, సత్యనారాయణ, పెంటావతి, ప్రభావతి, పరంగి, లక్ష్మయ్యా, దుర్గాభవాని, తిర్పతయ్యా, పవన్ పాల్గొన్నారు.

అయ్యప్ప మాలాధారులకు అన్నదానం

మాల్: చింతపల్లి మండల పరిధిలోని గొడకొండ్ల గ్రామానికి చెందిన గొవర్ధన్ గురువారం అయ్యప్ప మాలధారులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా పరత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గురుస్వాములు మట్ట యాదయ్యగౌడ్, మానాల శ్రీను, కెశగొని పరమేశ్వర్, అంజనేయులు, బాప అక్మణ్, మాధవులు, తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

చింతపల్లి : పీఆర్‌టీయూ డైరీ, క్యాలెండర్‌ను గురువారం మం డల కేంద్రంలోని ఎం ఈఓ కార్యాలయంలో ఎంఈఓ గురువారావు, ఎస్ఐ నాగభూషన్ రావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో గజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు శరభ శ్రీనివాస్, సుధాకరాచారి, రాష్ట్ర నాయకులు లక్ష్మణ్, కిరణ్ కుమార్, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు వోలె సుధీర్, ప్రధాన కార్యదర్శి శివరంగాచారి, పీఆర్‌టీయూ నాయకులు వేముల రాజేష్, శ్రీనివాస్, మల్లికార్జున్, అశ్రఫ్, ఉదయశ్రీ, సుధీర్ రెడ్డి, యాదగిరి, దుర్గా ప్రసాద్ తో పాటు పీఆర్‌టీయూ మండల ప్రాదేశిక సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్, డైరీ ఆవిష్కరిస్తున్న ఎంఈఓ, ఎస్ఐ

ధర్మదీక్ష పోస్టర్ ఆవిష్కరణ


ధర్మదీక్ష పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

దేవరకొండ, నమస్తే తెలంగాణ : సీపీఎస్ విధానాన్ని రద్దచేసి పాత పెన్షన్‌ను కొనసాగించాలని కోరుతూ ఈ నెల 7న గజ్వేల్‌లో నిర్వహించనున్న ధర్మదీక్ష వాల్ పోస్టర్‌ను గురువారం పద్మట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో హెచ్ఎం రెబకా, సంఘం నాయకులు రాగి రవీందర్, పి లక్ష్మయ్యా, మహమూద్, చందర్, కె వెంకటేశ్వర్లు, పొట్టముత్యాలు, రాందాస్, రవికుమార్, విజయ్, శ్రీనివాస్, జనార్ధన్‌రెడ్డి, మోతిలాల్, సరిత, నిర్మల, సుజాత, అల్వాల్‌రెడ్డి, శిరీషరాణి తదితరులు పాల్గొన్నారు.

(Dwaraka) https://t.me/telugudailynews

గ్రామపంచాయతీలుగా 20తండాలు



రాళ్లవాగుతండా వ్యూ

దామరచర్ల : తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. అందుకు సంబంధించిన ప్రతిపాదనలు పంపాలని అధికారులకు ఆదేశాలు జారీచేయడంతో మండలంలో అధికారులు ఆదిశగా సర్వేలు నిర్వహించి, సదుపాయాలు, తండాల పరిధిలోని దూర వ్యత్యాసాలను సేకరించి దామరచర్ల, అడవి దేవులపల్లి మండలాలకు సంబంధించిన 20తండాలను జీపీలుగా చేసేందుకు ప్రభుత్వానికి నివేదికను అందజేశారు. దామరచర్ల మండలంలోని కేశవాపురం పంచాయతీ పరిధిలో తెట్టకుంట, జేత్రాంతండా, లావూరిబీక్యాతండా, లావూరితండా (మంగళదుబ్బతండా), నూనావత్‌తండా(సాత్‌తండా), మాన్‌తండా (దన్యాలబండతండా, మంగళతండా), కొండ్రపోల్ పంచాయతీ పరిధిలో పర్తూనాయక్‌తండా(దుబ్బతండా, లావూరి తండా, ధనావత్‌తండా), బండావత్‌తండా(సొంగతండా, గేరేతండా), రాళ్లవాగుతండా, కేజేఆర్‌కాలనీ పంచాయతీ పరిధిలోని గోన్యాతండా(దూద్యాతండా), కొత్తపేట, తిమ్మాపురం పంచాయతీ పరిధిలోని పు ట్టలగడ్డతండా, తూర్పుతండా, వాచ్యాతండా పంచాయతీ పరిధిలోని బెట్టతండా(గాంగ్యాతండా), బొల్లిగుట్టతండా ను, కల్లేపల్లి పంచాయతీ పరిధిలోని శాంతినగర్‌ను(కపూర్‌తండా, మోదుగుల కుంటతండా), అడవిదేవులపల్లి మండలంలోని చాంప్లాతండా పంచాయతీ పరిధిలోని జాల కోటితండా(హంతండా), గోన్యాతండా(బంజారతండా) నడిగడ్డ పంచాయతీపరిధిలోని నల్లమిట్టతండా(రావులగడ్డ, సారేగూడెం), మొల్కచర్ల పంచాయతీ పరిధిలోని బంగారు కుంటతండా(చింతచెట్టు తండా)ను కలుపుకొని నూతన గ్రామ పంచాయితీలుగా ఏర్పాటు చేసే విధంగా అధికారులు ప్రతిపాదనలు పంపడం జరిగింది.

ప్రతి నెలా 8 వరకు పింఛన్

● ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ టౌన్ : గత నెలలో సకాలంలో పింఛన్ తీసుకోకుండా ఆందోళన చెందుతున్న పింఛన్‌దారులు ఇక నుంచి ప్రతి నెలా 8 వరకు పింఛన్‌దారులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా పింఛన్ తీసుకోవచ్చునని స్థానిక ఎమ్మెల్యే నలమోతు భాస్కర్‌రావు తెలిపారు. పింఛన్‌దారుల ఇబ్బందులను పరిష్కరించేందుకు గురువారం ఆయన జిల్లా కలెక్టర్‌ను కలిసి సమస్యను వివరించారు. స్పందించిన కలెక్టర్ గౌరవఉప్పల్ హైదరాబాద్‌లోని బ్యాంకు అధికారులతో మాట్లాడారు. గత నెలలో మిర్యాలగూడ నియోజకవర్గంవ్యాప్తంగా రూ.8 కోట్ల మేరకు పెండింగ్‌లో ఉన్న పింఛన్ చెల్లింపునకు ఆమోదించారన్నారు. ప్రతి నెల 8 వరకు పింఛన్ అందేలా హైదరాబాద్ బ్యాంకు అధికారులతో మాట్లాడించి సమస్యను కలెక్టర్ సహకారంతో పరిష్కరించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

చివరి భూములకు సాగునీరందించాలి : జూలకంటి



ఎన్ఎస్పీ ఎస్ఈకి వినతిపత్రం అందజేస్తున్న జూలకంటి రంగారెడ్డి తదితరులు

మిర్యాలగూడ, నమస్తే తెలంగాణ : నాగార్జునసాగర్ ఎడమకాల్వ ఆయకట్టు చివరి భూములకు సాగునీరందించి, కుంటలు చెరువులు నింపాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆధ్వర్యంలో ఎన్ఎస్పీ ఎస్ఈ నర్సింహకు గురువారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, నాగిరెడ్డి, చంద్రశేఖర్‌యాదవ్, జగదీష్‌చంద్ర, రాంమూర్తి తదితరులు ఉన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలి : నర్సిరెడ్డి

మిర్యాలగూడ, నమస్తే తెలంగాణ : అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ఇంజం నర్సిరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం నర్సిరెడ్డిని పట్టణ నాయకులు పూలమాలలు, శాలువాలతో సన్మాణించారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఎండీ.సలీం, ఎంవీఆర్.రెడ్డి, పిల్లుట్ల బ్రహ్మం, సుంకు శ్రీనివాస్, బాలకృష్ణారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, రవి, మహేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

పట్టణాన్ని క్లీన్ సిటీగా తీర్చిదిద్దాలి

● మున్సిపల్ చైర్‌పర్సన్ నాగలక్ష్మి



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ నాగలక్ష్మి

మిర్యాలగూడ, నమస్తే తెలంగాణ : మిర్యాలగూడ పట్టణాన్ని క్లీన్‌సిటీగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ తిరునగరు నాగలక్ష్మీభార్గవ్ అన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ సమావేశ మందిరంలో స్వచ్ఛ సర్వేక్షన్ 2018లో భాగంగా పాఠశాలల ఉపాధ్యాయులకు, హోటళ్లు, దవాఖానల యజమానులకు, స్వయం సహాయక సంఘాల మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా ఉన్న మున్సిపాలిటీలలో పరిశుభ్రతను పరిశీలిస్తారని, దీని ఆధారంగా మార్కులు కేటాయిస్తారని తెలిపారు. పట్టణాన్ని క్లీన్‌సిటీగా రూపుదిద్దేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సత్యబాబు, ఖాదర్‌భాషా, పురుషోత్తంరెడ్డి, ఖాదర్, ఘనీ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సకాలంలో రుణాలు అందించాలి

● లీడ్ బ్యాంకు మేనేజర్ సూర్యం



మాట్లాడుతున్న లీడ్ బ్యాంకు మేనేజర్ సూర్యం

మిర్యాలగూడ రూరల్ : ఈ యాసంగి సీజన్‌లో రైతులకు సకాలంలో రుణాలను అందించి వారిని తగిన విధంగా ప్రోత్సహించాలని లీడ్ బ్యాంకు మేనేజర్ సూర్యం అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో జాయింట్ మండల్ లెవల్ బ్యాంకర్ల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వైపరిత్యాల కారణంగా పంట దెబ్బతిని అన్నదాతలు ఆర్థికంగా నష్టపోకుండా క్రాప్ ఇన్సూరెన్స్ 100 శాతం ప్రీమియం చేయాలని బ్యాంకర్లను కోరారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగులకు రుణాలను సకాలంలో అందించాల్సిన అవసరముందన్నారు. సమావేశంలో ఎస్‌బీఐ అసిస్టెంట్ మేనేజర్ శ్రవణ్‌కుమార్, ఏఓ జయప్రద, ఈఓపీఆర్డీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రికార్డులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలి

● జడ్పీసీఈఓ హనుమానాయక్



రికార్డులను పరిశీలిస్తున్న హనుమానాయక్

నార్కట్‌పల్లి: ప్రభుత్వ కార్యాలయ రికార్డు లు ప్రజలకు జవాబుదారీగా ఉండేందుకు అధికారులు పారదర్శకంగా పనులు నిర్వహించాలని జడ్పీ సీఈఓ హనుమానాయక్ అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి 2015-16, 2017 సంవత్సరాల్లో ప్రభుత్వం నుంచి విడుదలైన ఖర్చుల రికార్డులను, కార్యాలయానికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారులు సమన్వయంగా పనిచేయాలని సూచించారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ పనులను ఈ నెల 26 వరకు పూర్తి చేసి జిల్లాలోనే నార్కట్‌పల్లి మండలాన్ని ఓడీఎఫ్ మండలంగా ప్రథ మస్థానంలో ఉంచేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు కృషి చేయాలన్నారు. ఇంటి పన్నులు సకాలంలో వసూలు చేసి గ్రామాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ముందుక సాగాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సురేష్ పాల్గొన్నారు.



పహాణీలను తనిఖీ చేస్తున్న ఇన్‌చార్జి ఆర్డీఓ గోపాలరావు

మాన్యువల్ పహాణీలను సిద్ధం చేయాలి

● ఇన్‌చార్జి ఆర్డీఓ గోపాలరావు

వేములపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూ రికార్డుల ప్రక్షాళనలో భాగంగా మాన్యువల్ పహాణీలను త్వరగా సిద్ధం చేయాలని ఇన్‌చార్జి ఆర్డీఓ గోపాలరావు అధికారులను ఆదేశించారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో జరుగుతున్న మాన్యువల్ పహాణీల పనితీరును ఆయన ఆకస్మికంగా సందర్శించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న అనేక భూ సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. పొరపాట్లు జరుగకుండా రెవెన్యూ సిబ్బంది ఆన్‌లైన్ చేయడంతో పాటు మాన్యువల్ పహాణీలను సిద్ధం చేయాలన్నారు. ఆయన వెంట తహసీల్దార్ దేశ్యానాయక్, నాయబ్ తహసీల్దార్ నిర్మలదేవి, వీఆర్వోలు ఉన్నారు.

మానవతా దృక్పథంతో బాధిత కుటుంబాలను ఆదుకోవాలి

● మాజీ ఎమ్మెల్యే విజయసింహారెడ్డి

మిర్యాలగూడ అర్బన్ : మానవతా దృక్పథంతో బాధిక కుటుంబాలకు ఆర్థికసాయం అందించి ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉంటుందని మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి అన్నారు. పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయంలో ఆలయ పూజారి అకాల మరణం చెందడంతో పూజారి కుటుంబసభ్యులకు మారుతి రోడ్డు లైన్స్ ట్రాన్స్‌ఫోర్ట్ అధినేత బత్తుల లక్ష్మారెడ్డి గురువారం పులిమేడు ఆశ్రమం ఆధ్వర్యంలో రూ.51,116లు ఆర్థిక సహాయం అందజేశారు. ఆర్థిక సహాయం చేసిన బత్తుల లక్ష్మారెడ్డి పులిమేడు అయ్యప్ప మాలధారణ స్వాములు సన్మానించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, భిక్షంగౌడ్, మహేందర్‌రెడ్డి, వెంకన్న, గురుస్వాములు కిషోర్‌రెడ్డి, జానకిరెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకై ఐక్యంగా పోరాడాలి : వెంకట్



సమావేశంలో మాట్లాడుతున్న వెంకట్

మిర్యాలగూడ అర్బన్ : ఎస్సీ వర్గీకరణ సాధించేందుకు మాదిగలంతా ఐక్యంగా ఉంటూ పోరాడాలని బహుజన విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గాదె వెంకట్ అన్నారు. స్థానిక ఆర్అండ్‌బీ అతిథి గృహంలో మాదిగ యూత్ జేఏసీ నియోజకవర్గ అధ్యక్షుడు పెదమాం వీరస్వామి ఆధ్వర్యంలో సోమవారం జేఏసీ నాయకులతో జరిగిన సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో శ్యామ్‌కుమార్, మంద శ్రీనివాస్, ప్రసాద్, విజయ్, సతీష్,రాజు, వెంకటయ్య, కిరణ్, మట్టయ్య, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

రేపు జీరాక్స్ షాపుల బంద్

పానగల్: ముడి సరుకుల రేట్లు, షాపు అద్దెలు, పేపర్ రేట్లు పెరిగినందుకు నిరసనగా శనివారం పట్టణ జీరాక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టే బంద్‌కు అందరూ సహకరించాలని నల్లగొం డ పట్టణ జీరాక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వనమా శ్యాం ప్రసాద్, ప్రధానకార్యదర్శి మాలె మల్లారెడ్డి కోరారు. గురువారం ఆ సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ముడిసరకుల రేట్లు, షాపు అద్దెలు, పేపరు రేట్లు పెరిగినందున దానికి నిరసనగా ఈనెల 6న చేపట్టే బంద్‌కు జీరాక్స్, నెట్‌సెంటర్లు, టైప్ ఇనిస్టిట్యూట్స్ సెంటర్ల వారు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు కమలాకర్‌రావు, జీరాక్స్ మెకానిక్ చంద్రశేఖర్, పి.అశోక్ కుమా ర్, ఎప్రాయిమ్, రఘు, అమ్జద్, బచ్చు మురళి, జగిని శరత్ కుమార్, వేణు తదితరులు ఉన్నారు.

(Dwaraka) https://t.me/telugudailynews

ఉదా: A = {1, 2, 3, 4}, n = 3

నల్లగొండ విద్యావిభాగం : అంధుల కోసం లిపిని రూపొందించిన లూయిస్ బ్రెయిలీ వారి పాటిట అక్షర ప్రదాతగా నిలిచడని జిల్లా కలెక్టర్ గౌరవ్ ఉప్పల్, ఎస్పీ శ్రీనివాస్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని అంధుల పాఠశాలలో గురువారం లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన కలెక్టర్, బ్రెయిలీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ అంధుల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ చేయుతనందించాలన్నారు. పోలీసు శాఖ తరుపున నెలకు రూ.15 వేలు అంధుల పాఠశాలకు అందజేస్తున్నామన్నారు. అనంతరం అంధుల పాఠశాల నిర్వహణ కోసం సహాయం చేసిన పలువురు దాతలను శాలువ, మోమెంటోలతో ఘనంగా సత్కారించారు. విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఇటీవల ఉద్యోగవిరమణ పొందిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు గొర్రె వెంకట్‌రెడ్డి పాఠశాలకు రూ. 25వేల ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో దాతలు దోసపాటి శ్రీనివాస్, రాందస్ వెంటకచారి, లింగరెడ్డి, డ్వాబ్ సంస్థ ప్రధాన కార్యదర్శి పి.చొక్కారావు, ఏఓ చంద్రశేఖర్, సంగీత మొబైల్స్ ఉద్యోగులు, పాఠశాల పూర్వ విద్యార్థులు పరేష్, సైదులు, వెంకన్న పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సాగర్ బుద్ధవనాన్ని సందర్శించిన బౌద్ధులు, విదేశీయులు

నాగార్జునసాగర్ : నాగార్జునసాగర్‌లోని బుద్ధవనాన్ని గురువారం బెంగుళూర్ మహాబోధి సొసైటీ బౌద్ధులతో పాటు స్విట్జర్లాండ్‌కు చెందిన బౌద్ధులు సందర్శించారు. శ్రీపర్వతారామంలోని గోపురంపైన, మ్యూజియంలో ఉన్న శిల్పాలను, స్థూపపార్కు, ధ్యానవనం, బుద్ధచరితవనం, మహాస్థూప పార్కుతో పాటు పలు ప్రాంతాలను వారు పరిశీలించారు. బుద్ధవనంలో గల అంతర్జాతీయ బౌద్ధమత అధ్యయన కేంద్రాల వద్ద ఏర్పాటు చేయనున్న ఆధ్యాత్మిక కేంద్రం స్థలాన్ని పరిశీలించారు. అనంతరం లాంచీలో నాగార్జునకొండకు వెళ్లి మ్యూజియాన్ని పరిశీలించారు. సాగర్‌ను సందర్శించిన వారిలో మహాబోధి సొసైటీ సభ్యులు ఆనంద్‌బంతే, బోధిపాల, బుద్ధిపాల, సత్యపాల, స్విట్జర్లాండ్‌కు చెందిన గేబీస్విజర్, రూడి నుల్లర్, మెక్‌టిల్ట్ జెక్కర్, మోనికా తడ్డి, అలెక్స్ తదితరులు ఉన్నారు. వీరితోపాటు టూరిజం డిప్యూటీ మార్కెటింగ్ మేనేజర్ ప్రవీణ్‌కుమార్, ఏఈ అంజనేయులు,

బుద్ధవనం సహాయక శిల్పి శ్యామ్‌సుందర్, గైడ్ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.


సాగర్‌లోని బుద్ధవనంలో బౌద్ధులు, విదేశీయులు


బుద్ధవనాన్ని పరిశీలిస్తున్న బౌద్ధులు

(Dwaraka) https://t.me/telugudailynews

మునుగోడు

గడువులోగా మిషన్‌భగీరథ పనులు పూర్తి చేయాలి

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి


పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి


వెంకటయ్య తల్లి చిత్రపటంవద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, తదితరులు

నాంపల్లి : ఇంటింటికీ తాగునీ రందించేందుకు ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంటును గడువులోగా పూర్తి చేయాలని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని ఎస్‌డబ్ల్యూ లింగోటంలో వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ పనులను ఆయన పరిశీలిం చారు. అధికారులు, కూలీలతో మాట్లాడారు. అనంతరం మాట్లాడుతూ 2018 సంవత్సరంలో తెలంగాణలోని ప్రతి గడపకు మంచినీటిని అందించి ప్రజల రుణం తీర్చుకుంటా మన్నారు. రాష్ట్రంలో మాట తప్పని ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఘనత సాధించారన్నారు. ఇప్పటికే ప్లాంటుకు సంబంధిం చిన పనులు 95 శాతం పూర్తయ్యాయన్నారు. ఆయన వెంట జడ్పీటీసీ ఏడుదొడ్ల శ్వేతరవీందర్‌రెడ్డి, మాజీ మండలాధ్య క్షుడు నాగులవంచ నరేందర్‌రావు, సర్పంచులు నర్సింహా రావు, కొండల్, కలకొండ దుర్గయ్య, శ్రీరాంరెడ్డి, యాదయ్య, మిషన్ భగీరథ అధికారులు ఉన్నారు.

టీఆర్‌ఎస్ నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే

నాంపల్లి : టీఆర్‌ఎస్ నాయకుడు పానగంటి వెంకటయ్య గౌడ్ తల్లి ఇటీవల మృతి చెందడంతో ఆయనను గురువారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పరామర్శించారు. అనం తరం వెంకటయ్య తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట జడ్పీటీసీ ఏడుదొడ్ల శ్వేత రవీందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ తుమ్మలపల్లి రాజవర్ధన్‌రెడ్డి, టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పానగంటి వెంకన్నగౌడ్, మాజీ మండలాధ్యక్షుడు నాగులవంచ నరేందర్‌రావు, సర్పంచులు శ్రీరాంరెడ్డి, నర్సింహారావు, కొండల్, నాయకులు నాయిని శేఖర్‌రెడ్డి, సర్దార్, హన్మంతు, భవాని యాదయ్య, పాండు తదితరులు ఉన్నారు.

పకడ్బందీగా భూ రికార్డుల ప్రక్షాళన చేపట్టాం

- నల్లగొండ ఆర్డీఓ వెంకటాచారి


రికార్డులు పరిశీలిస్తున్న ఆర్డీఓ వెంకటాచారి

మునుగోడు : భవిష్యత్తులో గ్రామీణ ప్రాంతాల్లో భూ సమస్యలు తలె త్తకుండా ప్రభుత్వం చేపట్టిన భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమాన్ని పక డ్బందీగా, సకాలంలో పూర్తిచేశామని ఆర్డీఓ వెంకటాచారి అన్నారు. గురు వారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన సంద ర్శించి, 11 గ్రామాల భూ రికార్డుల ప్రక్షాళన నివేదికను, రికార్డులను పరి శీలించారు. అనంతరం అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా 90 శాతానికి పైగా రైతుల సమ స్యలు పరిష్కారమౌతాయన్నారు. ప్రతి రికార్డును సక్రమంగా ఉంచి రెవెన్యూ శాఖ బలోపేతానికి కృషి చేయాలనికోరారు. ప్రతి సర్వే నెంబ ర్‌ను పక్కాగా కంప్యూటరీకరణ చేయాలన్నారు. సమావేశంలో తహసీ ల్దార్ హెచ్. ప్రమీల, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసులు, డీటీసీఎస్ అంజ నేయులు, సీనియర్ అసిస్టెంట్ దాడి రాజిరెడ్డి, ఆర్ఐ ప్రతాప్, అధికా రులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీసిద్ధార్థ డిగ్రీ కళాశాల క్యాలెండర్ ఆవిష్కరణ

మునుగోడు : మండల కేంద్రంలోని శ్రీసిద్ధార్థ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో రూపొందించిన 2018 నూతన సంవత్సర క్యాలెం డర్‌ను గురువారం కళాశాలలో చైర్మన్ కడారి చంద్రయ్య, అధ్యా పకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ కోడె శ్రీశైలం, ప్రిన్సిపాల్ గుత్తి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

చండూరు: ఈ నెల 19, 20, 21తేదీల్లో నల్లగొండ పట్టణంలో నిర్వహించనున్న ఏబీవీపీ 36వ రాష్ట్ర మహాసభలను విజయ వంతం చేయాలని సంఘం భాగ్ కన్వీనర్ పేర్ల గణేశ్ కోరారు. గురువారం చండూరులో జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహాసభల్లో మొదటి రోజు కేంద్ర మంత్రులు హాజ రుకానున్నట్లు తెలిపారు. సమావేశంలో నాయకులు ఉంగరాల అనిల్, శీలం సందీప్ రెడ్డి, బొమ్మకంటి శ్రీహరి, బిజిలి స్వామి, రాజు,ఉపేంద్ర, రాహుల్, సాయి, భరత్,శ్రీకాంత్ పాల్గొన్నారు.

విద్యాసదస్సును జయప్రదం చేయండి : ప్రభాకర్‌రెడ్డి


మాట్లాడుతున్న యానాల ప్రభాకర్‌రెడ్డి

చండూరు : ఈ నెల 7వ తేదీన నల్లగొం డలోని ఏచూరి గార్డెన్స్‌లో నిర్వహించే విద్యాసదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠ శాలల సమాఖ్య (ట్రస్మా) జిల్లా అధ్యక్షుడు యానాల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురు వారం చండూరులోని గాంధీజీ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో జరిగిన ట్రస్మా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తూ అకాల మరణం పొందిన ఉపాధ్యాయులు, సిబ్బంది కుటుంబాలను సంఘం ఆదుకుంటుందని తెలిపారు. 10వ తరగతిలో 10 జీపీఏ సాధించిన విద్యార్థులతో పాటు నూరు శాతం ఫలితాలు సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ప్రతిభా పురస్కారాలతో పాటు ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు కూడా అందిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో ట్రస్మా జిల్లా ప్రధాన కార్యదర్శి కోడి శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు శిరంశెట్టి శ్రీధర్ బాబు, అశోక్, భాస్కర్, నర్సింహ, వెంకన్న, చంద్రశేఖర్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

పైపులైన్ పనులకు సహకరించాలి

- దేవరకొండ ఆర్డీఓ లింగ్యానాయక్

మర్రిగూడ : మండలంలోని అంతంపేట గ్రామంలో మిషన్‌భగీరథ పథకం కింద వేసే పైప్‌లైన్ పనులకు గ్రామస్తులు సహకరించాలని దేవర కొండ ఆర్డీఓ లింగ్యానాయక్ అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పైపులైన్ శివన్నగూడ నుంచి సంస్థాన్ నారాయణపురం మండలానికి వెళ్తుందని, ఇందుకోసం తీసే గుంతల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూస్తామని, అనం తరం సిమెంట్ రోడ్డు వేయిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తహ సీల్దార్ దాసరి బీఆర్ అంబేద్కర్, నాంపల్లి సీఐ ఏ.బాలగంగిరెడ్డి, గ్రామ సర్పంచ్ రాచమళ్ల నరేందర్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం


బాధితురాలికి ఆర్థికసాయం అందిస్తున్న లింగారెడ్డి

శాలిగౌరారం : మండల పరిధిలోని అంబారిపేట గ్రామా నికి చెందిన పాల ఉత్పత్తి దారుడు చిర బోయిన మల్లయ్య ఇటీవల అనారోగ్యం తో మృతి చెందాడు. అతను మదర్‌డెయి రీలో సభ్యుడై ఉండ డం వల్ల గురువారం గ్రామ పాల ఉత్పత్తి దారుల సహకార సంఘం చైర్మన్ గుత్తా లింగారెడ్డి మృతుని భార్య చంద్రమ్మకు రూ.5వేల ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ మార్కెండయ్య, డైరెక్టర్లు తోట లింగయ్య, చామ యాదగిరిరెడ్డి, చెలకాని మల్లయ్య, బీరం జగత్‌రెడ్డి, అంతోన్‌రెడి, పాలత్పత్తిదారులు పాల్గొన్నారు.

మూఢనమ్మకాలను విడనాడాలి : నరేష్

నాంపల్లి : సమాజంలో ప్రస్తుతం ఉన్న మూఢనమ్మకాలను విడనాడాలని సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి నరేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా పోలీస్, కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో మూఢనమ్మకాలపై అవగాహన కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న నిరక్షరాస్యత, పేద రికం వల్ల ప్రజలు మూఢనమ్మకాలను విస్వసిస్తున్నారన్నారు. వాటి వల్ల ఎన్నో నష్టాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జిప్రిన్సిపాల్ కె. వెంకన్న, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వెంకన్న, అధ్యాపకులు కెఎన్ నర్సింహారావు, రజనీకాంత్, సంపత్‌రావు, శిరీష తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు నిర్మించుకోవాలి


పనులు పరిశీలిస్తున్న సర్పంచ్ నాగేష్‌యాదవ్

మర్రిగూడ : గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంట్లో మరుగు దొడ్డి నిర్మించుకో వడం ద్వారా సంపూర్ణ పారి శుధ్యం కోసం కృషి చేయాలని లెంకలపల్లి గ్రామ సర్పంచ్ పాక నాగేష్‌యాదవ్ అన్నారు. గురువారం గ్రామంలో స్వచ్ఛభారత్ కింద మంజూరైన మరుగుదొడ్ల నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. మరుగుదొడ్లు నిర్మించుకున్న వారికి ప్రభుత్వం రూ.12 వేల ఆర్థిక సాయం అందచేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ ఏర్పుల యాదయ్య, స్థానికులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

చండూరు : పీఆర్‌టీయూ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని గురువారం మండల కేంద్రంలో సంఘం నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్య దర్శి టి. శ్రీనివాసులు ఎంఈఓ రవీందర్, మండల అధ్యక్ష, కార్యదర్శులు మాదగోని వెంక టేశం, ఎడ్ల భిక్షం, గోన మోహన్‌రావు, జి. యాదగిరి రెడ్డి, గుత్తా శేఖర్, తాళ్లపల్లి రవి, ఎస్. రాములు, బుచ్చిరెడ్డి, రామ్మూర్తి, రవి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మయ్య మృతికి పలువురి సంతాపం

శాలిగౌరారం : మండల పరిధిలోని గురజాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు, న్యాయవాది కోక లక్ష్మయ్య ఇటీవల మృతి చెందాడు. గురువారం అతడి చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, నాయకులు వడ్డెపల్లి రవికుమార్, బండపల్లి కొమరయ్యగౌడ్, నూక సత్తయ్యయాదవ్, టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కట్టా వెంకట్‌రెడ్డి, గుండా శ్రీనివాస్, సర్పంచ్ ననుబోతుల అంజయ్యయాదవ్, తదితరులు ఉన్నారు.

కబడ్డీ పోటీలను విజయవంతం చేయాలి


పోస్టర్ ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

నాంపల్లి : మండల కేంద్రంలో ఈ నెల 10 నుంచి 12వ తేదీ వరకు నిర్వహించే జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను విజయవంతం చేయా లని పీఎస్ హెచ్‌ఎం శ్రీనయాచారి కోరారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమి కోన్నత పాఠశాలలో కర్నాటి శివకుమార్ జ్ఞాపకార్థం నిర్వహించే జిల్లా స్థాయి కబడ్డీ పోటీల వాల్‌పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో పూల వెంకటయ్య, ఏదుళ్ల రాములు, కర్నాటి జయప్రకాశ్, అబ్బెనబోయిన చందుయాదవ్, మేకల యాదయ్య, చాపల యాదయ్య, ఉపాధ్యాయులు వెంకటయ్య, దామోదరాచారి, కర్నె యాదయ్య, సుద ర్శనాచారి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలు క్రమశిక్షణతో మెలగాలి

మునుగోడు : కాంగ్రెస్ కార్యకర్తలంతా క్రమశిక్షణతో మెలగాలని ఆ పార్టీ ఓబీసీ జిల్లా కార్యదర్శి బూడిద లింగయ్యయాదవ్ కోరారు. గురు వారం మండలంలోని ఇప్పర్తిలో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావే శంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో జడ్పీటీసీ జాజుల అంజయ్య గౌడ్, జగిని లింగారెడ్డి, ఆవుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

భ్రమలు కల్పిస్తున్న బీజేపీ ప్రభుత్వం : సత్యం

మునుగోడు : ప్రజలు అనేక సమస్యలతో సతమతమౌతుంటే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మాత్రం భ్రమలు కల్పిస్తూ వారిని మోసగిస్తోందని సీపీఐ జిల్లా సహాయ కార్య దర్శి నెల్లికంటి సత్యం అన్నారు. గురువారం మండల పరిధిలోని కొరటికల్‌లో నిర్వహిం చిన గ్రామసభలో మాట్లాడారు. పార్టీ మండల కార్యదర్శి సుర్గి చలపతి, నాయకులు మిర్యాల భీరప్ప, దయాకర్, పాండు, జనార్ధన్, సురేందర్, కనకయ్య పాల్గొన్నారు.

నేడు వివేకానంద జయంత్యోత్సవాలు

మర్రిగూడ : స్థానిక గుమ్మకొండ కొండల్‌రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో సహస్ర వేదిక్ సేవా సమితి, మర్రిగూడ గ్రామ భారతి ఆధ్వర్యంలో శుక్రవారం వివేకానంద జయంత్యోత్సవాలను నిర్వహిస్తున్నట్లు సమితి అధ్యక్షుడు కలెట్ల అరుణ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

(Dwaraka) https://t.me/telugudailynews

నకిరేకల్

ntnews.com ntnalgonda.com

(Dwaraka) https://t.me/telugudailynews

'కల్యాణలక్ష్మి'ని సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే వేముల వీరేశం
- స్వయంగా లబ్ధిదారు ఇంటికి వెళ్లి చెక్కు అందజేత
- సంక్షేమ పథకాలను అర్హులంతా సద్వినియోగం చేసుకోవాలని సూచన

నకిరేకల్ : కల్యాణలక్ష్మి పథకాన్ని నిరుపేద ఆడబిడ్డలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వేముల వీరేశం సూచించారు. మండలంలోని మర్రూరు గ్రామానికి చెందిన రెడ్డబోయిన జానమ్మకు కల్యాణలక్ష్మి పథకం నుంచి మంజూరైన రూ.75వేల చెక్కును గురువారం స్వయంగా ఆయన లబ్ధిదారు ఇంటికి వెళ్లి అందజేసి మాట్లాడారు. పేద కుటుంబాలకు చెందిన ఆడబిడ్డల వివాహానికి ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు తలెత్తకూడదన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం కల్యాణలక్ష్మి పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నదన్నారు. సంక్షేమ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తున్నదని అన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పూజర్ల శంభయ్య, మండలాధ్యక్షుడు పల్‌రెడ్డి నర్సింహారెడ్డి, ఎంపీటీసీ బాలరాజు, సర్పంచ్ నరేందర్, శ్రీనివాస్, లొడంగి జాన య్య, నకిరేకంటి హరీష్ తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే వీరేశం

ఎమ్మెల్యేకు సన్మానం

నకిరేకల్ ఆనందో్‌బ్రహ్మ యోగామండలి ఆధ్వర్యంలో పట్టణంలోని కడపర్తి రోడ్డులో ఏర్పాటు చేసిన యోగా కేంద్రం ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే వీరేశం, పుష్ప దంపతులను యోగా మండలి సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి రోజూ యోగా సాధన చేయడంతో అనారోగ్యం బారి నుంచి బయటపడొచ్చని అన్నారు. యోగాతో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం పొందవచ్చన్నారు. కార్యక్రమంలో యోగా గురూజీలు చల్మరాజు, రామలింగం, గౌరయ్య, యోగా సభ్యులు పైళ్ల శశిధర్‌రెడ్డి, గర్దాసు లింగయ్య, సింగరి రాములు, గంజి సాయిరాం, వీరారెడ్డి, అంజయ్య, సురేష్, అంజనేయులు, రాజు, లక్ష్మినర్సు, గంగాధర్; నగేష్, పద్మ, యాదమ్మ పాల్గొన్నారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలి

నకిరేకల్ : నిరుద్యోగ యువతకు ఇంగ్లిష్ వర్క్ రెడీనెస్ అండ్ కంప్యూటర్ ట్రైనింగ్ కోర్సులో ఉచిత శిక్షణ అందజేసి ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు ఐకేపీ ఏపీఎం చంద్రశేఖర్, జేఆర్పీ సునంద గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 18నుంచి 25సంవత్సరాల వయస్సు మధ్యగల నకిరేకల్, కేతేపల్లి, చిట్యాల, శాలిగౌరారం మండలాలకు చెందిన నిరుద్యోగ యువత దరఖాస్తుకు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తిగల వారు ఈనెల 4 నుంచి 8వరకు పదో తరగతి మెమో, రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, మూడు పాస్‌ఫోటోలతో నల్లగొండ రాంనగర్‌లోని టీటీడీసీ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9640514443, 9652717658 సెల్ నెంబర్లును సంప్రదించాలని కోరారు.

నేడు కంటి వైద్య శిబిరం

నకిరేకల్ : ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ శ్రీమహాలక్ష్మికంటి దవాఖాన వారి సహకారంతో శుక్రవారం పట్టణంలోని సంఘ భవనంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని సంఘ అధ్యక్ష, కార్యదర్శులు పసల మరియదాసు, తొనుపునూరి సోమయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. హెల్త్‌కార్డు ఉన్న పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గ్రామాభివృద్ధికి కృషి చేయాలి : ఎంపీడీఓ జయమ్మ



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ జయమ్మ

కేతేపల్లి : గ్రామాల అభివృద్ధికి గ్రామాభివృద్ధి కమిటీలు కృషి చేయాలని ఎంపీడీఓ జయమ్మ కోరారు. మండల పరిధిలోని గుడివాడ గ్రామంలో జీపీడీపీ కమిటీలకు గురువారం నిర్వహించిన ఒక రోజు శిక్షణా కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. పారిశుధ్య నిర్వహణ, లింగ సమానత్వం, పోషకాహారం, ఆరోగ్యం, వాటర్‌షెడ్ తదితర అంశాలపై కమిటీ సభ్యులకు ఆమె అవగాహన కల్పించారు.కార్యక్రమంలో సర్పంచ్ షేక్ నఫీస్, ఎంపీటీసీ రాచకొండ యాదగిరిగౌడ్, పంచాయతీ కార్యదర్శి మజహర్‌బాబా, సీఆర్పీలు ఎ.మల్లయ్య, కె.మహేందర్, పలువురు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్ పాలనలోనే గ్రామీణ రోడ్లకు మహర్దశ

- ఎంపీపీ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి



సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ మల్లికార్జున్‌రెడ్డి

నార్కట్‌పల్లి : టీఆర్ఎస్ పాలనలోనే గ్రామీణ రోడ్లకు మహర్దశ పట్టిందని ఎంపీపీ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని చెర్వుగట్టు గ్రామ పరిధిలోని గుమ్మళ్లబాయి గ్రామంలో పంచాయతీ నిధులు రూ.5లక్షల వ్యయంతో నిర్మించ తలపెట్టిన సీసీరోడ్డు పనులకు గురువారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా పని చేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్గ రమణ బాలకృష్ణ, ఉప సర్పంచ్ పెద్దిరెడ్డి నారాయణరెడ్డి, దేవాలయ డైరెక్లర్లు మేకల వెంకట్‌రెడ్డి, బాలెం భిక్షం, మర్రి నర్సింహ, వార్డుసభ్యులు వంపు శివ, బండమీది లింగస్వామి, మేడి శం కర్, ఆది చంద్రయ్య, శంకరయ్య, కోటి, వేణు, గాదె లతీఫ్ పాల్గొన్నారు.

లారీ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డికి సన్మానం

నకిరేకల్ : నకిరేకల్ లారీ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన కొల్లు వెంకట్‌రెడ్డిని జిల్లా పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దైద రవీందర్ గురువారం శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షోభంలో ఉన్న రవాణా రంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు మొ ర్సు శంకర్, సోమనబోయిన రాంబా బు, యాదగిరి, చౌగోని శంకర్, గిరి, శ్రీనివాస్‌రెడ్డి, సైదులు, ఎండీ మహబూబ్‌అలీ, రియాజ్‌ఖాన్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

సావిత్రీబాయి సేవలు చిరస్మరణీయం

- ఎంపీపీ మల్లికార్జున్‌రెడ్డి
- గురుకుల పాఠశాలలో పూలే జయంతి వేడుకలు

నార్కట్‌పల్లి : మహిళా వికాసానికి సావిత్రీబాయి చేసిన సేవలు చిరస్మరణీయమని ఎంపీపీ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి అన్నారు. సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకొని గురువారం స్థానిక పట్టణంలోనున్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఆమె చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. సామాజిక కట్టుబాట్లను తట్టుకొని బాలికల విద్యాభివృద్ధికి విశేషమైన కృషి చేసిన ఘనత సావిత్రీబాయి పూలేకే దక్కుతున్నదని అన్నారు. అనంతరం విద్యార్థినులకు ఆటలపోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రమ, ప్రధానోపాధ్యయుడు డోకూరి శ్రీనివాస్‌రెడ్డి, ఎ. సురేందర్ రెడ్డి, సృజనాకుమారి, ఎన్. శేఖర్ రెడ్డి, తొంట కృష్ణ, భానుప్రకాష్, అరుణ, వెంకన్న, నాగమణి, శోభ పాల్గొన్నారు.



విద్యార్థినులకు బహుమతులు అందజేస్తున్న ఎంపీపీ మల్లికార్జున్‌రెడ్డి

'విశ్రాంత ఉద్యోగులు సమాజ సేవకు ముందుకు రావాలి'

నకిరేకల్ : విశ్రాంత ఉద్యోగులు సమాజ సేవకు ముందుకు రావాలని తెలంగాణ మెడికల్ పబ్లిక్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు ఎం. సుదర్శన్ సింగ్ అన్నారు. పట్టణంలోని శ్రీనివాసా ఫంక్షన్‌హాల్‌లో గురువారం జరిగిన ఓగోడు పీహెచ్‌సీ సీహెచ్ఓ ప్రమీలాదేవి ఉద్యోగ విరమణ సభకు ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎన్‌జీవోస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ లక్ష్మణ మూర్తి, యూనియన్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ మత్స్యగిరి, వంటల సోమయ్య, వరికుప్పల శ్రీనివాస్, జీవి శ్రీనివాస్, శ్రీకాంత్, సైదులు, అంజయ్య పాల్గొన్నారు.



ప్రమీలను సన్మానిస్తున్న యూనియన్ ప్రతినిధులు

'పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి'

కట్టంగూర్, నమస్తే తెలంగాణ : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈదులూరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్.ఉమ అన్నారు. ఉద్దీపన శానిటేషన్ లీడ్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో గురువారం పాఠశాల విద్యార్థులు స్వచ్ఛదూత్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి నిర్మించుకొని పర్యావరణ పరిరక్షణకు సంపూర్ణ మద్దతు పలుకాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ నాగార్జున, ఉపాధ్యాయులు మురళీకృష్ణ, జబ్బార్, లూర్థమ్మ, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి

- ఎంపీపీ లింగస్వామి
- ఎరసానిగూడెంలో మరుగుదొడ్ల నిర్మాణాల పరిశీలన

కట్టంగూర్, నమస్తే తెలంగాణ : మరుగుదొడ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేలా చూడాలని ఎంపీపీ కొండ లింగస్వామి అన్నారు. స్వచ్ఛ భారత్ పథకంలో భాగంగా మండలంలోని ఎరసానిగూడెం గ్రామంలో లబ్ధిదారులు నిర్మించుకుంటున్న మరుగుదొడ్ల నిర్మాణాలను గురువారం ఆయన ఎంపీడీఓ గోన మోహన్‌రావుతో కలిసి పరిశీలించి మాట్లాడారు. గ్రామంలో ఇంటింటా మరుగుదొడ్డి నిర్మించుకొని పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలని సూచించారు. వందశాతం మరుగుదొడ్లను నిర్మాణం పూర్తి చేసి ఓడీఎఫ్‌గా ప్రకటించాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట సర్పంచ్ బండారు సుమలతశంకర్, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, సాక్షరభారత్ మండల కో ఆర్డినేటర్ నిమ్మగోటి కోటయ్య, ఫీల్డ్, టెక్నికల్ అసిస్టెంట్లున్నారు.



కట్టంగూర్ : మార్కింగ్‌ను పరిశీలిస్తున్న ఎంపీపీ లింగస్వామి

పరిసరాల శుభ్రత అందరి బాధ్యత..

కేతేపల్లి : పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని కాసనగోడు గ్రామ సర్పంచ్ బొజ్జ సైదమ్మరామకృష్ణ అన్నారు. గ్రామ స్వచ్ఛతా దినోత్సవంలో భాగంగా గురువారం స్థానికంగా నిర్వహించిన గ్రామసభలో ఆమె మాట్లాడారు. గ్రామంలో ఇంటింటా మరుగుదొడ్డి నిర్మించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కందుల మోహన్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనారాయణ, ఉపసర్పంచ్ రావిరాల దయాకర్, శెట్టి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



కేతేపల్లి : సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ సైదమ్మ

సంక్షిప్తంగా...

- **నార్కట్‌పల్లి :** నేషనల్ ఆయూష్ మిషన్‌లో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ విద్యార్థులకు శుక్రవారం వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నట్లు అక్కెనపల్లి మెడికల్ అధికారి విజయేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.
- **చిట్యాల :** పీఆర్టీయూ క్యాలెండర్‌ను స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎంపీపీ బట్టు అరుణాఐలేష్, జడ్పీటీసీ శేపూరి రవీందర్ గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలోమండలాధ్యక్షుడు బాల్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.
- **చిట్యాల :** మండల పరిధిలోని పిట్టంపల్లి గ్రామంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కొమటిరెడ్డి చిన వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ గ్రామ శాఖ నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. గ్రామశాఖ అధ్యక్షుడిగా కడారి వెంకటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అనంతరెడ్డి, ఉపాధ్యక్షుడిగా మేడి యాదయ్య, ప్రధాన కార్యదర్శిగా బండారు భూపాల్‌రెడ్డిని ఎన్నుకున్నారు.
- **నార్కట్‌పల్లి :** హోంగార్డులకు వేతనాల పెంపు అమలు చేసి ఆదుకున్న సీఎం కేసీఆర్‌కు హోంగార్డులు జీవితాంతం రుణపడి ఉంటారని ఏఎస్ఐలు శ్రీనివాస రావు, శ్రీహరి అన్నారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న హోంగార్డు వెంకన్నకు కానిస్టేబుల్ రేగట్టె రమేష్ గురువారం బియ్యం అందజేసి మాట్లాడారు.

నల్లగొండ

ntnews.com ntnalgonda.com

యూకో బ్యాంక్ 6వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
వ్యాపారులకు ఖాతాదారులకు విశిష్ట సేవలు అందిస్తున్న యూకో బ్యాంక్ నల్లగొండ బ్రాంచి మేనేజర్ శ్రీ S.P.Moharana గారికి మరియు అసిస్టెంట్ మేనేజర్ శ్రీ ఆర్.ప్రవీణ్ నాయక్ గారికి మరియు సిబ్బందికి 6 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
SRI. S.P.MOHARANA GARU
Branch Manager,
UCO Bank, Nalgonda
శ్రీ ఆర్.ప్రవీణ్ నాయక్ గారు
Asst. Branch Manager,
UCO Bank, నల్లగొండ
శ్రీ విజయదుర్గ ఏజన్సీస్
తిరుమలనగర్, నల్లగొండ,
సెల్: 9949308500
కొత్తకొండ శ్రవణ్‌కుమార్
ప్రొప్రయిటర్

అంధుల లిపి కోసం శ్రమపడిన బ్రెయిలీ

కలెక్టర్ గౌరవ్ ఉప్పల్


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌరవ్ ఉప్పల్, పక్కన మాలె శరణ్యారెడ్డి

నీలగిరి: అంధుల లిపి తయారీ కోసం లూయిస్ బ్రెయిలీ ఎంతో శ్రమపడ్డారని కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని శ్రీనివాస్‌నగర్‌లో గల వికలాంగుల హాస్టల్‌లో లూయిస్ బ్రెయిలీ 209వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంధులకు బ్రెయిలీ లిపి తయారు చేయడానికి ప్రత్యేకంగా నిర్మించిన ఒక నూతన పద్ధతిని రూపొందించారని తెలిపారు. ఈ లిపి ద్వారా అంధుల సులభంగా చదువుకునేందుకు వీలు కలుగుతుందన్నారు. ఈ లిపి ద్వారా అనేక మంది వికలాంగులు విద్యను అభ్యసిస్తున్నారన్నారు. విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులను ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. లూయిస్ బ్రెయిలీ చేసిన కృషి పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం వికలాంగులు కేక్‌కట్ చేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ రీజనల్ ఆర్గనైజర్ మాలె శరణ్యారెడ్డి, డీడీ అశ్రిత, ఆర్జేడీ లలితాకుమారి, పీడీ పుష్పలత, సీడీపీఓ కృష్ణవేణి, సూపరింటెండెంట్ నర్సింగరావు, సందీప్ పాల్గొన్నారు.


స్వచ్ఛభారత్‌పై మహిళలకు వివరిస్తున్న కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి

'స్వచ్ఛభారత్'లో మహిళలు ముందుండాలి

పానగల్: స్వచ్ఛభారత్ కార్యక్రమంలో మహిళలు ముందుండాలని కౌన్సిలర్ రావుల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం వీటీకాలనీ కమ్యూనిటీ హాల్లో మహిళాసంఘాలకు స్వచ్ఛభారత్, మున్సిపాలిటీపై వివరించారు. మహిళలు ఇల్లుతోపాటు పరిసరప్రాంతాలు శుభ్రంగా ఉండేవిధంగా చూడాలన్నారు. ప్రతిఒక్కరూ మరుగుదొడ్లు నిర్మించుకోవాలని, బహిరంగప్రదేశాల్లో మల,మూత్ర విసర్జన చేయకుండా చూడాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త పడవేయకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నిషేధిత ప్లాస్టిక్ కవర్లను వాడవద్దనున్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా నల్లగొండ పట్టమాన్ని స్వచ్ఛనల్లగొండగా తీర్చి దిద్దుటకు చర్యలు తీసుకోవాలని, జాతీయస్థాయిలో గుర్తింపు పొందుటకు సహకరించాలన్నారు. అదేవిధంగా మున్సిపల్‌యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని తగిన ర్యాంక్ ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగులు జ్యోతి, సిబ్బంది, మహిళా సంఘాలప్రతినిధులు, మహిళలు తదితరులు ఉన్నారు.

బీసీ సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న బీసీ సంఘం నాయకులు

నల్లగొండ రూరల్: బీసీ సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు చక్రహరి రామరాజు మాట్లాడుతూ బీసీలకు రిజర్వేషన్ 50శాతానికి పెంచి అన్ని కులాలకు ప్రాతినిధ్యం లభించేలా రిజర్వేషన్లను ఏబీసీడీ గ్రూపులుగా విభజించి చట్టం చేయాలని కోరారు. ప్రభుత్వం అన్ని బీసీ కులాలకు 10ఎకరాల భూమి కేటాయించి 10కోట్లతో భవనాలు నిర్మించుకొనే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సంఘం ప్రధానకార్యదర్శి వైద్యుల సత్యనారాయణ కాసోజు విశ్వనాథం, సూర్యనారాయణ, సురిగి యాదయ్య, నకిరేకంటి కాశయ్య, శంకర్, చొల్లేటి ప్రభాకర్, సత్యనారాయణ, యాదయ్య, నిమ్మల పిచ్చయ్యగౌడ్, సీతరాములు, కృష్ణాచారి, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండ రూరల్: రాష్ట్ర హోంమంత్రి నాయిని నరసింహారెడ్డిని 1969 ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామరాజు, ప్రధానకార్యదర్శి మారం సంతోష్‌రెడ్డి గురువారం హైదరాబాద్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షాలు తెలిపారు. ఈనెల 11న హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించనున్న 1969 తెలంగాణ ఉద్యమకారుల క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరుకావాలని కోరినట్లు తెలిపారు.

చెత్తను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి: కమిషనర్


ఎల్‌ఎస్‌గుట్ట డంపింగ్ యార్డును పరిశీలిస్తున్న వెంకటేశ్వర్లు

నల్లగొండ, నమస్తే తెలంగాణ: పట్టణంలోని ఆయావార్డుల్లో చెత్తను ఎప్పటికప్పుడు శుభ్రంచేసి మున్సిపాలిటీని చెత్తరహిత పట్టణంగా తీర్చిదిద్దేలా కృషి చేయాలని మున్సిపాలిటీ ఇన్‌చార్జి కమిషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం లతీఫ్‌సాబ్ గుట్ట సమీపంలో ఉన్నటువంటి డంపింగ్ యార్డులను పరిశీలించి ఆ శాఖకు సంబంధించిన జవాన్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లతో మాట్లాడి పలు ఆదేశాలు జారీ చేశారు. అన్ని వార్డుల్లో చెత్తను తొలగించి ఎప్పటికప్పుడు డంపింగ్ యార్డులకు తరలించాలన్నారు. డంపింగ్ యార్డుల్లోను తడిపొడి చెత్త వేర్వేరుగా వేయాలని సూచించారు. ఈ సందర్భంగా 27వ వార్డులోని వెంకటరమణ కాలనీలో మహిళాకార్మికులు, స్థానికులతో మాట్లాడి స్వచ్ఛసర్వేక్షన్‌లో భాగంగా పలు సూచనలు చేసి వారి నుంచి అభిప్రాయాలు తీసుకున్నారు.

పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి


శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంఈఓ అరుణశ్రీ

తిప్పర్తి: ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి విద్యాకమిటీ చైర్మన్లు కృషి చేయాలని మండల విద్యాధికారి టి.అరుణశ్రీ అన్నారు. గురువారం స్థానిక ఎంఆర్సీభవనంలో జరిగిన పాఠశాలల యాజమాన్యం కమిటీ, ప్రధానోపాధ్యాయులకు జరిగిన ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎలాంటి సమస్యలున్న వెం టనే గుర్తించి వాటిని పరిష్కరించే విధంగా ఎస్‌ఎంసీ చైర్మన్లు కృషి చేయాలన్నారు. పదోతరగతిలో మండలం ఉత్తీర్ణత శాతం పెరిగేలా ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యత పాటించే విధంగా ప్రతిరోజూ పర్యవేక్షించాలన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తుందన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిలో చైర్మన్లు భాగస్వాములై పాఠశాలలను అభివృద్ధిలో ఉంచాలన్నా రు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుంద ని, విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, పాఠశాలకు గైర్హాజరు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. బడి బయట పిల్లలను బడిలో చేర్పించే విధంగా అందరూ చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయు లు రాజాకాంత, సుంకరి భిక్షంగౌడ్, మహేందర్‌రెడ్డి, శౌకత్ అలీ, సురేందర్‌రెడ్డి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎస్‌ఎంసీ చైర్మన్లు పాల్గొన్నారు.

నర్సిరెడ్డి, సుధారాణికి సత్కారం


సత్కరిస్తున్న డీఐఈఓ బి.హనుమంతరావు, అధ్యాపకులు

నల్లగొండ విద్యావిభాగం: ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాళ్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన నల్లగొండ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు చెందిన మందడి నర్సిరెడ్డిని, అధ్యాపకుల సంఘం రాష్ట్ర మహిళాకార్యదర్శిగా ఎన్నికైన ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల అధ్యాపకురాలు సుధారాణిని గురువారం జిల్లా కేంద్రంలోని కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి మెమోరియల్ ప్రభుత్వ బాలుర, వృత్తి విద్యా జూనియర్ కళాశాలలో డీఐఈఓ బి.హనుమంతరావుతోపాటు ఆ కళాశాల అధ్యాపకులు, శాలువాలు, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్ విద్యను బలోపేతం చేసేందుకు కృషి చేస్తామన్నారు. రాబోయే విద్యాసంవత్సరం విద్యార్థులకు ఉచిత బస్‌పాస్‌లు, మధ్యాహ్న భోజనం అందించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ బాలుర కళాశాల ప్రిన్సిపాల్ నరేంద్ర కుమార్, కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ సీఈఓ గోనారెడ్డి, యాదయ్య, కోటేశ్వర్, రాజు, అన్సారీ, విజయ్, కొండల్, మహిళా అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

సేవా దృక్పథంతో పనిచేస్తేనే గుర్తింపు


రాజేందర్ దంపతులను సన్మానిస్తున్న ఉద్యోగులు

నల్లగొండ, నమస్తే తెలంగాణ: ఉద్యోగులు సేవా దృక్పథంతో పని చేస్తేనే గుర్తింపు లభిస్తుందని రిటైర్డు ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి మేరెడ్డి శ్యాంప్రసాద్‌రెడ్డి, ఐబీ ఎస్‌ఈ హమీద్‌ఖాన్ అన్నారు. ఐబీ డిప్యూటీ ఎస్‌ఈ సిరికొండ రాజేందర్ ఉద్యోగవిరమణ సమావేశంలో గురువారం ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య లాంటి ఇంజినీర్లు చివరివరకు అద్దె ఇంట్లో ఉంటూ సేవలు చేసినట్లు తెలిపారు. నీటిపారుదల ఉద్యోగులు చేసేటటువంటి సేవలు పూర్తిగా రైతులకే అందనున్నట్లు తెలిపారు. రైతులకు పూర్తిస్థాయిలో సాగునీటిని అందించినప్పుడే సంతృప్తి చెందాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా రాజేందర్ దంపతులను ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. డీఈ గోన శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈఈ సత్యశీలారెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల సమస్యలు పరిష్కరించాలని దీక్ష

నీలగిరి: రాష్ట్రంలో ఉన్న గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు కనీస సదుపాయాలు కల్పించాలని గురుకుల పాఠశాలల పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ సమీపంలోని ఎస్సీ గురుకుల పాఠశాల వద్ద 32 గంటల నిరవధిక దీక్షను సంఘం అధ్యక్షుడు గోలి ప్రభాకర్ నిర్వహించారు. ఉదయం 9 గంటలకు దీక్ష ప్రారంభం కాగా పోలీసులు వచ్చి దీక్షకు అనుమతిలేదని, విరమించాలని కోరారు. దీంతో పోలీసులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు మధ్య తోపులాట జరిగింది. సంఘం నాయకుడు గోలి ప్రభాకర్‌ను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం గోలి ప్రభాకర్ మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించాలని శాంతియుతంగా ఆందోళన చేస్తుంటే అరెస్టు చేయడమేంటని ప్రశ్నించారు. అనంతరం వ్యక్తిగత పూచికత్తుపై విడుదల చేశారు. కార్యక్రమంలో కమిటీ నాయకులు కుడతాల నాగయ్య, దార యాదయ్య, శ్రీనివాస్, సరిత, బొల్లు యాదయ్య, లింగయ్య ఉన్నారు.

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

రికార్డులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలి

జడ్పీసీఈఓ హనుమానాయక్



రికార్డులను పరిశీలిస్తున్న హనుమానాయక్

నార్కట్‌పల్లి: ప్రభుత్వ కార్యాలయ రికార్డులు ప్రజలకు జవాబుదారీగా ఉండేందుకు అధికారులు పారదర్శకంగా పనులు నిర్వహించాలని జడ్పీ సీఈఓ హనుమానాయక్ అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి 2015-16, 2017 సంవత్సరాల్లో ప్రభుత్వం నుంచి విడుదలైన ఖర్చుల రికార్డులను, కార్యాలయానికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారులు సమన్వయంగా పనిచేయాలని సూచించారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ పనులను ఈనెల 26 వరకు పూర్తి చేసి జిల్లాలోనే నార్కట్‌పల్లి మండలాన్ని ఓడీఎఫ్ మండలంగా ప్రథమ స్థానంలో ఉంచేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు కృషి చేయాలన్నారు. ఇంటి పన్నులు సకాలంలో వసూలు చేసి గ్రామాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సురేష్ పాల్గొన్నారు.

అభివృద్ధితోనే భారీ విజయం సాధిస్తాం

మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి



మునుగోడు: ఇప్పర్తిలో ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

మునుగోడు: ఎప్పుడు ఎన్నికలు వచ్చినా టీఆర్‌ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధితోనే భారీ విజయం సాధిస్తామని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఇప్పర్తిలో ఉదయాన్నే ఆ గ్రామంలో ఇంటింటికి పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవడంతోపాటు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేసి చూపిస్తుందన్నారు. నియోజకవర్గంలో రైతులకు రెండు ఎకరాలకు సాగునీరు అందించేందుకు ప్రాజెక్టులను సైతం ఏర్పాటు చేస్తున్నామన్నారు. అలాగే ఎంపీటీసీ ఉపఎన్నికల్లో టీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించి మరోసారి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని స్పష్టం చేశారు. మౌలిక సదుపాయాలు కల్పించడంలో తాను ఇప్పటికే గ్రామాలకు భారీ నిధులు కేటాయించానని, ఈ ప్రాంతంలోని దళిత కుటుంబాలకు మూడెకరాల భూమిని సైతం మొదటివిడతలో పంపిణీ చేశామని వెల్లడించారు. ప్రతి టీఆర్‌ఎస్ కార్యకర్త ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లో తీసుకెళ్లాలని సూచించారు. ఇక నుంచి గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకు గ్రామాల్లోనే బసచేస్తానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ బండా పురుషోత్తమ్‌రెడ్డి, టీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు భవనం శ్రీనివాస్‌రెడ్డి, పూల వెంకన్న, కిష్టాపురం సర్పంచ్ ఆకుల వెంకన్న, టీఆర్‌ఎస్ ఎంపీటీసీ అభ్యర్థి కదిరె లింగయ్య, నాయకులు ఐతరాజు పర్వతం, రేపాక శంకర్, గ్రామశాఖ అధ్యక్షుడు కొత్త శంకర్, బూడిద వెంకన్న, బోయ గాలయ్య, కోటేశ్వర్‌రావు, సాలయ్య, బొజ్జ శ్రీను, వర్కాల నరేందర్ తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
ఫైనాన్స్ కంపెనీలలో సీనియర్/జూనియర్ అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, సూపర్‌వైజర్స్, డేటా ఎంట్రీ, కలెక్షన్ బాయ్స్ కావలెను. జీతం: 17,500/- to 24000/- రూం+భోజనం ఫ్రీ, Q:10th to Degree, బైక్ సౌకర్యం, M/F కావలెను. ఫోన్:7901537201, 7901537128.
NLG_10606

KIDNEY STONES
★మూత్రపిండాల్లో రాళ్ళ సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 40 సం॥ అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidney Stones, Opp: Rly. డిగ్రీ కాలేజ్, తార్నాక, Sec-bad. Ph: 9550336677, 9866007924.
NT-195341

DTCP APPROVED PLOTS
★ New Launching DTCP Approved Plots Near Yadagirigutta 150 Sq.yds 4,50,000/- Rs Only, this offer outrate customers only. For details & site visit Whatsaap -9032878926
NT-176892

WANTED
★SS గ్రూప్ కంపెనీలలో పనిచేయుటకు All సూపర్‌వైజర్స్, ప్రొడక్షన్ సూ॥వైజర్స్, B.Sc. కెమిస్ట్రీ, ITI ట్రేడ్స్, హెల్పర్స్, ప్యాకర్స్ అర్జంటుగా కావలెను. జీ : 13000 - 18000/-. రూం+ మీల్స్ సౌ॥. Q : 5th-డిగ్రీ, డై॥ఆఫీస్ Ph: 7330266175
NT-195339

WANTED
★జాబ్ గ్యారంటీ: మీ జిల్లాలో నూతనంగా ప్రారంభించిన కం॥లో పనిచేయుటకు సూ॥వైజర్స్, హెల్పర్స్, ప్యాకర్స్, ITI ఆల్ ట్రేడర్స్, ఇన్‌చార్జెస్, జీ: 18,000/- - 24,000/- రూం+భో॥ ఫ్రీ Age: 18-35, 5th, డిగ్రీ. Ph: 9703417043/ 8367642170
NT-180

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అర్జెంటుగా కావలెను
★మీ జిల్లాలో మాకు ఉన్న కంపెనీలలో పని చేయుటకు సూ॥వైజర్స్, హెల్పర్స్, ప్యాకింగ్ బాయ్స్, టీం లీడర్స్, Q: 5th నుండి 10th, ITI, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, స్త్రీ/పు, జీ: 18K to 24K, రూం+భో॥ ఫ్రీ. అనుభవం అవసరం లేదు. Ph : 9502428163/ 7793973822.
NT-189828

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్లకు 150/- ప్రతి అదనపు లైన్‌కు 40/-
పేరుమార్పు,పోయినవి వాటికి 4లైన్లకు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note:3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount

పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, (గ్రా. చర్లపల్లి, మం: నల్లగొండ.
సెల్: 9182777625, 626, 627, 628
నల్లగొండ: 918277629 | సూర్యాపేట: 9182777630 | సూర్యాపేట: 9182777631
కోదాడ: 9182777196 | మిర్యాలగూడ: 9182777059 | భువనగిరి: 9182777636
దేవరకొండ: 8096677635 | చౌటుప్పల్: 9182777638 | హాలియా: 8096677635

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న పీఆర్టీయూ నాయకులు

తిప్పర్తి: ఉపాధ్యాయుల సమస్యలను నిరంతరం పరిష్కరించడమే పీఆర్టీయూ ధ్యేయమని జిల్లా అధ్యక్షుడు సుంకరి భిక్షంగౌడ్ అన్నారు. గురువారం మండలకేంద్రంలోని ఎంఆర్సీభవనంలో పీఆర్టీయూ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులకు వచ్చే ఏప్రిల్ వరకు ఇంక్రిమెంట్లు, బదిలీలు కల్పించడానికి, సీపీఎస్ పెంన్షన్ విధానం రద్దు చేయడానికి కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ అరుణశ్రీ, జిల్లా ప్రధానకార్యదర్శి రవీందర్‌రెడ్డి, మండల అధ్యక్ష, కార్యదర్శులు మహేందర్‌రెడ్డి, నాగభూషణచారి, విజయ ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శౌకత్‌అలీ, రాజాకాంత, రాధకిషన్, నారాయణ, చక్రు, లక్ష్మి, జానకి తదితరులు పాల్గొన్నారు.

తలాక్ బిల్లును అడ్డుకోవడం సిగ్గుచేటు: బీజేపీ

శివాజీనగర్: కేంద్రంలో మోడీ ప్రభుత్వం అత్యంత సాహసోపేతంగా ట్రిపుల్ తలాక్ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి ముస్లిం మహిళలకు న్యాయంచేసే దిశగా చర్యలు చేపడుతుంటే రాజ్యసభలో కాంగ్రెస్ పార్టీ బిల్లును అడ్డుకునేందుకు చూడడం సిగ్గుచేటని బీజేపీ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సయ్యద్ పాష అన్నారు. గురువారం పట్టణంలోని నేతాజీ సుభాష్‌చంద్రబోస్ విగ్రహం వద్ద మైనార్టీ మోర్చా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తలాక్ బిల్లు లోక్‌సభలో ఆమోదం పొందిన తర్వాత దేశవ్యాప్తంగా ముస్లిం మహిళలు ఆనందంతో సంబురాలు చేసుకుంటుంటే కాంగ్రెస్ పార్టీ మాత్రం రాజ్యసభలో బిల్లు అడ్డుకునేందుకు ప్రయత్నాలు చేయడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో నాయకులు గోలి మధుసూదన్‌రెడ్డి, నూకల వెంకట్‌నారాయణరెడ్డి, పోతేపాక సాంబయ్య, కంకణాల నాగిరెడ్డి, పట్టణాధ్యక్షుడు నిమ్మల రాజశేఖర్‌రెడ్డి, బషీరుద్దీన్, మాజీద్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు



నివాళులర్పిస్తున్న అరుంధతీయ మేధావుల సంఘం నాయకులు

నీలగిరి: దేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా మహిళలకు విద్యనందించిన సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను గురువారం అరుంధతీయ మేధావుల సంఘం ఆధ్వర్యంలో సంఘం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి సంఘం నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నాటి సమాజంలో అనేక కట్టుబాట్లు ఉండి మహిళలకు విద్య నిరాకరించబడిన సమాజంలో మహిళల విద్యే అసలైన సమాజ ప్రగతికి సోపానమని చాటి చెప్పిన మహనీయురాలన్నారు. మహిళల కోసం పాఠశాలలు స్థాపించి ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా కూడా వెనక్కుపోకుండా మహిళలకు విద్య నందించారన్నారు. కార్యక్రమంలో సంఘం ప్రధానకార్యదర్శి భాషపాక చంద్రశేఖర్, జి. నర్సింహా, విజయపాల్, ఎం.వెంకన్న, ఆంజనేయులు, వి. వెంకన్న, లింగస్వామి, తదితరులు ఉన్నారు.

రేపు జీరాక్స్ షాపుల బంద్

పానగల్: ముడి సరుకుల రేట్లు, షాపు అద్దెలు, పేపర్ రేట్లు పెరిగినందుకు నిరసనగా శనివారం పట్టణ జీరాక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టే బంద్‌కు అందరూ సహకరించాలని నల్లగొండ పట్టణ జీరాక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వనమా శ్యాం ప్రసాద్, ప్రధానకార్యదర్శి మాలె మల్లారెడ్డి కోరారు. గురువారం ఆ సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ముడిసరకుల రేట్లు, షాపు అద్దెలు, పేపరు రేట్లు పెరిగినందున దానికి నిరసనగా ఈనెల 6న చేపట్టే బంద్‌కు జీరాక్స్, నెట్‌సెంటర్లు, టైప్ ఇన్‌స్టిట్యూట్స్ సెంటర్ల వారు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు కమలాకర్‌రావు, జీరాక్స్ మెకానిక్ చంద్రశేఖర్, పి.అశోక్ కుమార్, ఎప్రాయిమ్, రఘు, అమ్జద్, బచ్చు మురళి, జగిని శరత్ కుమార్, వేణు తదితరులు ఉన్నారు.

ఈనెల 8 వరకు పింఛన్ల అందజేత

నల్లగొండ, నమస్తే తెలంగాణ: జిల్లాలోని ఆయా సామాజిక వర్గాలకు అందించేటువంటి ఆసరా పింఛన్లను ఈనెల 8 వరకు పంపిణీ చేయనున్నట్లు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఆర్.అంజయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, చేనేత, కల్లుగీత, ఒంటరి మహిళలు ఆయా పోస్టాఫీస్‌ల ద్వారా నవంబర్‌కు సంబంధించిన పింఛనును తీసుకోవాలని సూచించారు.

శ్మశాన వాటిక కబ్జాదారులపై చర్య తీసుకోవాలి

నల్లగొండక్రైం: 30వ వార్డులోని మునుగోడు రోడ్డులో ఉన్న 1వ నెంబర్ వినాయక ఉత్సవ మండపం పక్కన ఉన్న ఎస్సీల శ్మశాన వాటికను కబ్జా చేసిన వారిపై చర్య తీసుకోవాలని దళిత సంఘాల నాయకులు ఎస్పీ శ్రీనివాస్‌రావుకు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ స్థలాన్ని బీజేపీ జిల్లా కమిటీ సభ్యులు అక్రమంగా కబ్జా చేసి గుడి నిర్మాణం చేపడుతున్నారని, దానిని వెంటనే నిలిపివేయాలని కోరారు. వినతి అందజేసిన వారిలో పెరిక మల్లికార్జున్, యాదగిరి, ఓంకారం, రమేష్, పెరిక కరణ్‌జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం ఈనెల 17న సమ్మె

నీలగిరి: వివిధ స్కీమ్‌ల్లో పని చేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 17న దేశవ్యాప్తంగా సమ్మె నిర్వహించనున్నట్లు సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం దొడ్డి కొమరయ్య భవన్‌లో సంఘం జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పథకాల్లో పనిచేస్తున్న వర్కర్లకు గౌరవవేతనం రూ.18 వేల ఇవ్వాలన్నారు. వారికి సంక్షేమ పథకాలను కూడా వర్తింపచేయాలని కోరుతూ జరిగే సమ్మెను జయప్రదం చేయాలని పిలు పునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్య క్ష, కార్యదర్శులు చిన్నపాక లక్ష్మీనారాయణ, ఎండీ సలీం, నాయకులు డబ్బీకార్ మల్లేష్, నారబోయిన శ్రీనివాస్, దండంపల్లి సత్తయ్య, మహ్మద్‌బిన్‌సయ్యద్, రామ్మూర్తి, పెంజర్ల సైదులు, నల్ల వెంకటయ్య, అద్దంకి నర్సింహా, మొసంగి అంజయ్య, బోడ ఇస్తారి, యాదయ్య, సోమయ్య పాల్గొన్నారు.